LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,129 | పేజీలు -12 | శనివారం - 07 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri

## ఇరాన్ విషయం పూర్తయ్యాక క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్ హెచ్చరిక



అనుకున్న దానికంటే వేగంగా ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నామన్న ట్రంప్

ఇరాన్ నావిక దళాన్ని నాశనం చేశామని తెలిపిన ట్రంప్

2లో

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు



2లో

- గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు

# అందుకే మాదిగల వైపు నిలబడ్డా

## ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నా

' మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం

హైదరాబాద్: చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని, ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం. వర్గీకరణ అంశంలో మాదిగవైపు న్యాయం ఉంది. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపే నిలబడ్డాను. తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి. ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు.. చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది. పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు,తర్జనభర్జనలు జరిగాయి. 20 ఏళ్ల నుంచి ఈ



సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను. మీరు కోట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆనాటి పాలకులు సండ్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నేరవేర్చాడు. నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అండగా నిలబడ్డాను. నా శక్తి ఉన్నంతవరకూ మీకు సాయం చేస్తాను' అని సీఎం రేవంత్ తెలిపారు



# రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి

2లో

## అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో వందలాది చిన్నారులు మృతి



2లో

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లో 181 మంది చిన్నారులు మృతి

లెబనాన్‌లో 7గురు, ఇజ్రాయెల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృతి

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం



2లో

బడ్జెట్ సమర్పణ సందర్భంగా ప్రకటించిన సిద్ధరామయ్య

పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా ఈ నిర్ణయం



## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల

- శాసనమండలిలో ప్రసంగిస్తుండగా బొత్సకు అస్వస్థత
- విషయం గమనించి విశ్రాంతి తీసుకోవాలన్న మంత్రి పయ్యావుల
- వెంటనే మండలికి చేరుకుని పరీక్షలు చేసిన వైద్యులు
- జీపీలో హెచ్చుతగ్గుల వల్లే ఇబ్బంది పడ్డారని వెల్లడి
- ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉందన్న డాక్టర్లు

2లో

# ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

## 90 రోజుల్లోగా చర్యలు చేపడతామన్న సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి
- జాతీయ స్థాయిలోనూ పాలసీ తేవాలని కోరిన టీడీపీ



అమరావతి: సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి మిగతా..2లో

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...

కేరళలోని ఇడుక్కి మరియన్ కాలేజీలో రాహుల్ గాంధీ సందడి

విద్యార్థుల కోరిక మేరకు కలరి విన్యాసాలు చేసిన రాహుల్

కలరిపయట్టు అన్ని మార్షల్ ఆర్ట్స్ కు తల్లి అని కితాబు

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో


మహాత్మా గాంధీ శ్రీనారాయణ గురు భేటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న వైనం



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేరళ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఇడుక్కి జిల్లాలోని మరియన్ కాలేజీ (కుట్టిక్కనం క్యాంపస్) విద్యార్థులతో ఆయన ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కేరళ అత్యంత ప్రాచీన యుద్ధ విద్య అయిన 'కలరిపయట్టు' (కలరి) విన్యాసాలను విద్యార్థులతో మిగతా..2లో

## నేడు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్



2లో

- నేడు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు
- రియల్ టైమ్ గవర్నెన్స్ సహా ఏపీ మోడల్‌ను ప్రపంచానికి వివరించనున్న చంద్రబాబు

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి

ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

అమెరికా ఇజ్రాయెల్ యుద్ధంపై స్పందించిన ఇరాన్ అధ్యక్షుడు

కొన్ని దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయన్న మసూద్ పెజెష్కియాన్

ఇజ్రాయెల్ పైకి అత్యాధునిక ఖోరంషహర్-4 క్షిపణుల ప్రయోగం

ఇరాన్ నేవీని నామరూపాల్లేకుండా చేశామన్న అమెరికా

భారీ బాంబులతో ఇరాన్ అణు కేంద్రాలపై విరుచుకుపడ్డ బి-2 బాంబర్లు



ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత తీవ్రతరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు "కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ప్రారంభించాయి" అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ మిగతా..2లో

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

- దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్న అమిత్ షా
- సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్లపై ప్రశంసలు
- ఆయుధాలు పట్టే వారికి ఆయుధాలతోనే సమాధానం ఇస్తామని హెచ్చరిక



ఢిల్లీ: దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా..2లో

## ఖమ్మం నగరపాలక సంస్థలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”



ఖమ్మం :లోకల్ గైడ్ :పేరి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు మరియు ఉప కమిషనర్ ప్రారంభించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలులో ఉండే ఈ కార్యాచరణలో నగర అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మేయర్ సూచించారు. నగర అభివృద్ధి వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. నగరంలోని 26వ డివిజన్ ప్రధాన రహదారిలోని మసీదు ప్రాంతం లో, క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రాంతం లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డివిజన్లో విద్యుత్ స్తంభాలు ఎక్కడపడితే అక్కడ నిరుపయోగంగా పడి ఉన్నాయి సంబంధిత విద్యుత్ అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే మరుగుదొడ్లు ఎప్పుడు తాళాలు వేసి ఉండటం దానికి సంబంధిత గుత్తేదారిని పిలిచి ప్రజా ప్రజల సౌకర్యానికి అందుబాటులో ఉండే విధంగా ఉండాలని షాపు రెంట్ పర్పస్ వాడుకోవాలని అధికారులతో చర్చించారు.కార్యక్రమంలో వారితోపాటు ఉప కమిషనర్ శ్రీనివాస్ సహాయ కమిషనర్, అనిల్ కుమార్, ఎన్రోల్మెంట్ ఏఈ శ్రీనివాస్, గోళ్ళ వెంకట్, వడ్డే బోయిన శీను,ఎస్సై మల్లయ్య, జవాన్ రాజు, ఆనంద్, బుజ్జి, రజిని ప్రసాద్, ముఖేష్, మదర్ , అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం-16వార్డులోని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ



సత్తుపల్లి :లోకల్ గైడ్ :పట్టణం-16వార్డులోని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, వార్డు కౌన్సిలర్లు జొన్నలగడ శ్రీనివాసరావు, దూదిపాల రాంబాబు,విరివాడ అపర్ణ నాగభూషణం, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి
## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



మిర్యాలగూడ మార్చి 6( లోకల్ గైడ్ తెలంగాణ)పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులు ప్రభుత్వ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లపై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్న సందర్భంలో ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సినటువంటి స్కాలర్షిప్స్ నేటికీ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు పరీక్షల సమయంలో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు ఫీజు చెల్లిస్తేనే కులాశాల యాజమాన్యాలు హాల్ టికెట్స్ ఇస్తామంటూ లేకపోతే హాల్ టికెట్స్ ఇవ్వమని విద్యార్థులను బెదిరిస్తున్న సందర్భం అలాగే కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులు చదువు కోలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డదని ఆయన అన్నారు ప్రభుత్వం గాంధీ విగ్రహానికి 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పేద విద్యార్థులు చదువుకునే చదువులకు మాత్రం ఎందుకు నిధులు విడుదల చేయడం లేదని ఆయన హెచ్చరించారు అంటే పేద విద్యార్థులు చదువుకోకూడ దా అంటూ ఆయన హెచ్చరించారు ఇకనైనా ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జక్క నాగేశ్వరావు, పోలగాని వెంకటేష్ గౌడ్, ఎర్రబెల్లి గంగాధర్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బీటలు బారి కుంగుతున్న పట్టించుకోరా...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బస్తి నుండి వివిధ మండలాలకు వెళ్లే దారి రోడ్డు మొత్తం కృంగి,బీటలు భారీ పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదని ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు.శుక్రవారం బెల్లంపల్లిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ దారి గుండా కళాశాలు,హాస్టళ్లకు విద్యార్థులు నిత్యం వెళ్తు ఉంటారని బైకులు,ఆటోలు,ఆ రంధ్రాలల్లో పడి జారీ పడి పెద్ద పెద్ద ప్రమాదాలు సంభవించే



అవకాశం ఉందని,అయినా కూడా ఈ రోడ్డును అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటలు బారిన రోడ్డుకు మరమ్మత్తులు చేయించి వివిధ మండలాలకు నిత్యం ప్రయాణాలు సాగించే ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను కోరారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్,పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లి జీ పీ పనుల్లో పంచాయతీ సిబ్బంది రహదారుల శుభ్రతే గ్రామ అభివృద్ధి కీ చిహన్నం

-సర్పంచ్ పూసం ఎల్లయ్య




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 6 : కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పూసం ఎల్లయ్య అనూహ్యమైన రీతిలో పంచాయతీ పనుల్లో ఏ మాత్రం జాప్యం జరగకుండా గ్రామ ప్రజల మన్నలను పొందుతున్నాడు. స్కూల్ లో గంట మొగినట్లుగా పంచాయతీ సిబ్బంది నీ అలర్ట్ చేస్తూ గ్రామ వీధుల్లో ఉదయం 8:00 గంటలకే చెత్తబండి ట్రాక్టర్ తో “ వచ్చిందమ్మా..వచ్చింది... మీ.. బజార్లోకి చెత్త బండి...వచ్చింది “ అంటూ సౌండ్స్ చేసుకుంటూ గ్రామ ప్రజల ఇంటి దెగ్గరకు వెళ్లిమరి చెత్తను తీసుకుంటూ పంచాయతీ సిబ్బంది, సెక్రటరీ, సర్పంచ్ గ్రామ ప్రజలకు నిధానంగా ఆప్యాయంగా పాలకరిస్తూ తడిచేత్తను, పొడిచేత్తను వేరు చేస్తూ ఇవ్వండి అంటూ ప్రజల మన్నలను పొందుతున్నారు. గ్రామ రహదారుల్లో ఎక్కడైనా ముళ్ల పొదల్లు ఉన్న, మురికినీరు, చెత్త పేరుకు పోయిన సర్పంచ్ పూసం ఎల్లయ్య సిబ్బంది తో తనుకూడా ఎటువంటి విబేధాం లేకుండా పనులను చక చక చేసుకుంటూ పోతున్నాడు. గ్రామ పంచాయతీ అభివృద్దే నా ధేయం అంటూ... నన్ను నమ్మిన నా గ్రామ ప్రజల కోసం ఏంతటి కష్టాన్నైనా నా భుజన వేసుకోని మోస్తాను అంటున్నా సర్పంచ్ ఎల్లయ్య. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ కె. అనూష , సిబ్బంది షేక్. పాషా, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలుకై పోరాడుదాం

-పీ ఓ డబ్ల్యూ కార్యదర్శి వై. జానకి




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 6 : ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి అంతర్జాతీయ మహిళ ఉత్సవాన్ని ఈనెల ఒకటి నుండి 8 వరకు అన్ని గ్రామాలలో సదస్సులు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సింగరేణి మండలం పేరుపల్లి జమల పెల్లి గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుల వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న మహిళలపై అన్ని విధాలుగా ఇంట బయట పని ప్రదేశాలలో అవమానాలకు వేధింపులకు గురి అవుతున్నారని మతోన్మాద బిజెపి ఆర్ ఎస్ ఎస్ మను వాద భావజాలాలను మహిళలపై రుద్దతూ వంటింటికి పరిమితం చేస్తున్నారని, మహిళలపై దాడులు మానభంగాలు యాసిడ్ దాడులు చిన్న పిల్లలపై, వృద్ధులపై అత్యాచారాలు హత్యలు నిత్యం జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను నేటి ప్రభుత్వాలు అమలకు పూలుకోకుండా తుంగలో తొక్కి వేస్తున్నారని,వీటికి వ్యతిరేకంగా శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలకై సమాజంలో మహిళలందరూ ఐక్యమై పోరాటాలలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకులు ఆలెం సుగుణ, మంగమ్మ, లక్ష్మి , పద్మ , జ్యోతి, సుజాత, నాగలక్ష్మి , బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## టీ ఎస్ కు పీ ఎస్ ఆర్ ఆర్ధిక సహాయం





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 6 : కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు తొగరా శ్రీను గత పంచాయతీ ఎన్నికల్లో యాక్సిడెంట్ లో కాలు ప్యాకెర్చర్ అయినసంగతి విధాతమే. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ( శ్రీనన్న ) గత పంచాయతీ, పుర పాలక ఎలక్షన్స్ షెడ్యూల్ లో బిజీగా ఉండటం వల్లనా తనని నమ్ముకున్న కార్యకర్తలకు కొంత దూరం ఉండవలస్సి వచ్చింది. అదేతరుణంలో ఏమాత్రం విశ్రాంతి లేకుండా కార్యకర్తలు ఎవ్వరు అదైర్య పడవద్దు నేను ఉన్నాను అంటూ తన ముఖ్య అనుచరులైన కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అయినా ఇమ్మడి తిరుపతి రావు కు చరవాణి లో తొగరా శ్రీను ను ఒక్కసారి పార్టీ కార్యాలయానికి తీసుకు రమ్మని కబురు పెట్టగా శుక్రవారం నాడు వెళ్లి మంత్రి శ్రీనివాస్ రెడ్డి నీ కలవడం జరిగింది. మంత్రి తొగరా శ్రీను ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని అదైర్యా పడవద్దు నేను ఉన్నాను నీకు అండగా అంటూ భరోసానిస్తూ భుజం తట్టి 10,000 / రూపాయలను ఆర్ధికంగా అందజేయటం జరిగింది. మనల్లన్ని నమ్ముకున్న కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల బాగోగులు చూస్సుకోవాలిసిన భాద్యత నా మీద ఉందాని ఎల్లప్పుడూ మీకు మీ పొంగులేటి శ్రీన్నన్న అధికారం లో ఉన్న లేకున్నా అండగా ఎల్లా వెళ్లాలా ఉంటాడు అనీ ఇమ్మడి తిరుపతి రావు కు భరోసానిస్తూ చిరునవ్వుతో భుజం తట్టి ధైర్యన్ని నిప్పినాడు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు మంత్రి శ్రీన్నన్న సమక్షంలో బి సీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీహరి నీ క లవడం జరిగింది. ఇమ్మడి బి సీ లాకు అన్యాయం జరగకుండా సత్వారమే నిధులను నియోజకవర్గలా వారీగా మంజూరు చేయవలస్సిందిగా ఇమ్మడి అడిగినాడు . శంనుకులంగా స్పందించిన మంత్రి త్వరగతిగా పరిశీలన చేసి ముఖ్య మంత్రి సలహా సూచనల మేరకు ఏ నియోజక వర్గానికి ఏంత కేటాయించాలో దాన్ని బట్టి విడుదల చేస్తాము అనీ బి సీ సంఘ నాయకులు, ప్రజలు అదైర్య పడవద్దు పలికినాడు.ఈ సందర్భంగా తీగరా శ్రీను మాట్లాడుతూ పొంగులేటి శ్రీన్నన్న పేదలపాలిట దేవుడు, ఆపద ఉంది అన్న అంటే నేను ఉన్న ను అంటూ ముందుండే ఏకైక వ్యక్తి. శ్రీన్నన్న ముఖం లో చిరునవ్వు చూస్తుంటే కొండతా దైర్యం వచ్చినట్లు ప్రతీ ఒక్క కార్యకర్త గుండెల్లో బలంగా నిలుస్తుంది. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో శ్రీన్నన్న మన జిల్లా కు, రాష్ట్ర నీకి దొరకడం ఎంతో పుణ్యం అనీ సంతోషం తో హితావ్ పలికినాడు.... ఎవ్వరు ఈరోజుల్లో గుర్తుంచుకొని పిలిచి మరి వెన్నుతట్టి, ఆర్ధికంగా సహాయం చేసేది అంటూ కన్నీటితో పొంగులేటి శ్రీన్నన్న కు జే జే లు కొట్టినాడు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన ---నగర మేయర్



ఖమ్మం:లోకల్ గైడ్ : స్థానిక 43వ డివిజన్ పాత జె ఆర్ ప్రసాద్ హాస్పటల్ ఎదురుగా సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.15లక్షల వ్యయంతో ఈ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా నగరంలోని ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బీజే క్లెమెంట్, నాయకులు సతీష్ రెడ్డి, శ ఏఈ శ్యామా, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ప్రారంభించిన చైర్పర్సన్...

త్వరితగతిన పనులు పూర్తయ్యేందుకు కృషి చేస్తాం...



మధిర, మార్చి 06 (లోకల్ గైడ్):మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు.పట్టణంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం ప్రాంతంలో లాంఛనంగా ఎన్పీడీసీఎల్ డి ఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులకు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ మధిర పట్టణం ను మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులకు గాను కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని.తెలిపారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు ద్వారా పట్టణం మెట్రో సిటీలతో సమానంగా అభివృద్ధి పథంలో అడుగులు వేయనున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న ఈ పనులు త్వరితగతి న నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా అధికారులు నిర్వహించాలని ఆమె కోరారు.అనంతరం డి ఈ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.28.14 కోట్లతో చేపడుతున్న ఈ పనులు పట్టణములో ప్రమాదాలు లేని విద్యుత్ సరఫరా కు మార్గం సుగమం కానున్నదని అన్నారు.కేబుల్ లైన్ నిర్మాణాలు పూర్తయితే అవంతరాలు లేని విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు.పనులను చేపడుతున్న క్రమంలో విద్యుత్ శాఖతోపాటు మున్సిపల్ శాఖ,టెలికాం,తాగునీటి సరఫరా,ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కేబుల్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన రవికుమార్ కౌన్సిలర్లు బోడెపుడి రేవతి,నాగార్జున తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా నాయకులు రంగా హనుమంతరావు పాటిబండ్ల సత్యంబాబు కర్నాటి రామారావు మాగం ప్రసాద్ రంగా శ్రీనివాస్ దోర్నాల సునీల్ ఎర్రమదాసు ప్రభాకర్ తలుపులు వెంకటేశ్వర్లు డేవిడ్ బోడిపుడి గోపి సామినేని రామనాథం బుల్లెద్దు రాజేంద్ర అద్దంకి రవికుమార్ సాలిక సురేష్ తదితరులు ఉన్నారు...

## అందురు కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేయాలి

అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి



నారాయణపేట మార్చి 6(లోకల్ గైడ్) అందరూ కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్, ఓబీజీ, ఆర్తో ,ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, మందులు, తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు .స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పీహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్నిపీ హెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అంతేకాక ఫైళ్ల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. నారాయణ పేట జిల్లా లో శుక్రవారం నుంచి 99 రోజుల పాటు 10 థీమ్స్ పై చేపట్టే కార్యక్రమాల గురించి మంత్రికి అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఓ మొగులప్ప, డిపివో సుధాకర్ రెడ్డి, డిఇఓ గోవిందరాజులు, డీ ఏ వో జాన్ సుధాకర్, సివిల్ సప్లై అధికారులు బాల్ రాజ్, సైదులు, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో ప్రైవేట్ బిల్లు పెట్టాలి

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ మర్చి 6( లోకల్ గైడ్ తెలంగాణ )జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావలసిన వాటా దక్కనీయకుండా రాష్ట్రంలో కొంతమంది అడ్డుపడుతున్నారని ఈ యొక్క విషయాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ శుక్రవారం ఏఐసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ నీ కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ప్రైవేట్ బిల్లు పెట్టాలని అంతేకాకుండా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసినటువంటి బీసీలకు కాకుండా పార్టీలు మారి వచ్చిన అగ్రకులాలకు అగ్ర తాంబూలం కేటాయిస్తూ కార్పొరేషన్ చైర్మన్లు కేటాయిస్తున్నారని పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని ఎఐసిసి ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ కు వివరించారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి..



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి06(లోకల్ గైడ్ న్యూస్): పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ..జి డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేగంగా అమలవుతోంది.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జి డబ్ల్యూ ఎం సి) ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,బల్దియా మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం,సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు,వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సానిటరీ సిబ్బంది, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి... మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి**

**సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి**

**పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం**

**99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు**




ఖమ్మం, మార్చి - 06:లోకల్ గైడ్ :ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆది నారాయణ, మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి



మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించక పోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు. గతంలో మధ్యవర్తులు లబ్దిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని, నేడు అటువంటి లబ్దిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు.క్రీడలలో భవిష్యత్తు ఉంటుందనే భావన యువతకు వచ్చేలా అవసరమైన ఇన్ ఫ్రా అభివృద్ధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గచ్చిబౌలిలో హాకీ క్రీడలు ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. క్రీడలలో గాయపడిన క్రీడాకారులకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోతులు, కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్ లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని, వీరు ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని, అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఆసక్తి లేని పక్షంలో అదే గ్రామంలో మరో లబ్ధిదారునికి కేటాయించాలని మంత్రి తెలిపారు. మార్చి చివరి వరకు మొదటి విడత మంజూరు చేసిన ప్రతి ఇల్లు గ్రౌండ్ కావాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా హెల్త్ సెక్టార్ పని తీరు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు అవసరమైన స్టాఫ్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఆధారంగా ఈ కార్యక్రమం అమలుకు నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రైయిన్ వల్ల ఇబ్బందులు ఎక్కడ ఉంటున్నాయో పరిశీలించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మార్చి 12న ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సమస్యలు జాయింట్ సర్వే ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు..ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగంలో చాలా అంశాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి, ఎరువుల, రసాయనాల వినియోగం తగ్గించడం, ఆధునిక సాగు పద్ధతులు వంటి అంశాలను ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయి, ఏప్రిల్ 16 న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10 ప్రత్యేక అంశాలతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్, ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు వైద్య శాఖ, ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ఎరైవ్ ఎలైవ్ పేరిట రోడ్ సేఫ్టీ కార్యక్రమం, ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, హౌసింగ్, ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, మే 4 నుంచి మే 10 వరకు వ్యవసాయ శాఖ, మే 11 నుంచి 16 వరకు విద్యాశాఖ, మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడా శాఖ, మే 25 నుంచి 30 వరకు మహిళ సంక్షేమం, జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ వరకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.మార్చి 7 నుండి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి స్కూల్స్, బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామం, పట్టణాల్లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసుకోవాలని, హోటల్స్, ఫంక్షన్ హాల్స్ వద్ద అధికంగా చెత్త ఏర్పడుతుందని, అక్కడ వాటిని డిస్పోజ్ చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభిస్తామని వైద్య శాఖ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల పై వీధి వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఏప్రిల్ 7న వరల్డ్ హెల్త్ డే రోజు వైద్య శాఖలో బాగా పనిచేసే వైద్యులు, సిబ్బందికి అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు. ఎయిడ్స్ హెచ్.ఐ.వి. నివారణ చర్యలు, మాతృ శిశు సంరక్షణ, హోమియోపతి, ఆయుష్, నకిలీ మందుల నివారణ దిశగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం ద్వారా పోలీస్, రవాణా శాఖ అధికారుల ద్వారా రోడ్ సేఫ్టీ పై వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. గత 3 సంవత్సరాల డేటా పరిశీలించి జిల్లాలో 50 శాతంకు పైగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు అక్కడ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు 99 రోజుల కార్యాచరణలో భాగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు ఉంటుందని, ఇందులో అనాథ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ, సైబర్ నేరాలు, గ్యాంబ్లింగ్, లోన్ యాప్ వేధింపులపై దృష్టి సారిస్తామని, బాల కార్మికుల నిర్మూలన, పిల్లలకు అవసరమైన వైద్య చికిత్స, పిల్లల దత్తత సక్రమంగా జరిగేలా అవగాహన ఉంటుందని అన్నారు.వ్యవసాయ శాఖ పరిధిలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రచారం చేయడం, యూరియా యాప్ బుకింగ్ పై అవగాహన కల్పన ఉంటుందన్నారు. విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు శుభ్రంగా ఉండేందుకు పాత సామాగ్రి, పాత కంప్యూటర్ ల తొలగింపు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పర్యావరణ ప్రాధాన్యత సందర్భంగా పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పచ్చదనం పెంపు చర్యలు, ప్లాస్టిక్ నియంత్రణకు మెగా డ్రైవ్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను ప్రతి మండలానికి నియమించినట్లు తెలిపారు. 30 రోజుల కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం, రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులు సంప్రదించి ఆధునిక సాగు పద్ధతులు నేర్చుకోవడం, యూరియా బుకింగ్ యాప్ లో సమస్యల తొలగింపు వంటి అంశాల లపై దృష్టి సారించామని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ పాలక వర్గాలను భాగస్వామ్యం చేస్తూ 99 రోజుల కార్యాచరణ అమలు చేయాలన్నారు. గ్రామాలలో ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబ శివరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఇంటి క్రింద 20 వేలు మంజూరు చేసిన లబ్దిదారులకు నేడు ఇందిరమ్మ ఇండ్లు తిరస్కరిస్తున్నారని తెలిపారు. అర్హులకు రద్దు చేసిన ఇండ్లు కేటాయించాలని, జిల్లాలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే సమయంలో అర్హులు అధికంగా ఉన్న పక్షంలో లాటరీ పద్ధతి అనుసరించా లని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి దశ నుంచి క్రీడలు భాగస్వామ్యం చేయాలని, పాఠశాల కరికులంలో క్రీడలు ఒక పార్ట్ గా మారాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్మించే డ్రైయిన్స్ అలైన్మెంట్ సరిగ్గా లేకపోవడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయని, దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, భద్రాచలం ఐటిడిఏ పీవో బి. రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడుదాం

## -మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 6 : దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాని మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు కూచించుకు పోతుంది అని , రూపాయి విలువ రోజురోజుకు దిగజారిపోయి సంక్షోభం వైపు పరుగులు తీస్తుందని , ఆదాని అంబానీ లాంటి కుబేరులు మరింత పెరిగిపోతూ సంపన్నులుగా మారిపోతున్నారని. పేదలు మాత్రం కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నారని అర్ధాకలితో అలమటిస్తూ అన్నమో రామచంద్ర అంటూ దేహరించాల్సిన పరిస్థితి ఈ దేశ ప్రధాని వ్యవసాయ కూలీలు రైతాంగ కార్మిక వర్గం లాంటి అన్ని వర్గాలపై తన దాడిని ఎక్కిపెట్టిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. శుక్రవారం రోజు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ ప్రథమ మహాసభ కారేపల్లి మండలం టేకులగూడెం గ్రామంలో అమరుడు లక్ష్మీనరసు నగర్ లో కూరాకుల నరసయ్య అధ్యక్షతన జరిగింది. మా సభకు ముందుగా డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య జండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగా గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అనేక చట్టాలను మార్చి కొత్తవి చేసి ప్రజలను పీడిస్తుందని. యాట రెండు కోట్ల ఉద్యోగాల మాట అటకెక్కిందని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఖాతాలో వేస్తామని ప్రజలను దగా చేసిన ప్రధానిగా మోడీ నిలిచారని , నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని. భారతదేశం వెలుగు పోతుందని తెగ ప్రచారం చేసుకుంటున్నా భారత పాలకులు ఆకలి సూచికల్లో 127 దేశాల్లో 105వ స్థానంలో ఉన్నదని అంటే మన పరిస్థితి ఏంటో అర్థం అవుతుందని గుమ్మడి నరసయ్య అన్నారు. ఈ మహాసభలో కార్యదర్శి కే లో పాపారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. వివిధ కారణాలతో రైతాంగ. కార్మిక పోరాటాలలో అమృతం పొందిన అమరవీరులకు సంతాపం తెలియజేశారు. మహాసభలో ఖమ్మం డివిజన్ అధ్యక్షునిగా కూరాకుల నరసయ్య. ఉపాధ్యక్షులుగా చల్ల రాజు. ప్రధాన కార్యదర్శిగా కే లోతు పాపారావు. సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు. కోశాధికారిగా ఎస్.కె హుస్సేన్ బి తో పాటు 16 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. మహాసభ కొత్తగా తెచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని. 200 రోజులు పని దినాలు కల్పించాలని. ఎలాంటి షరతులు లేకుండా రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని. 12 వేల రూపాయల జీవన భృతి వెంటనే ఇవ్వాలని మహాసభ తీర్మానించనైనది. మార్చి 24, 25 తేదీలలో కామారెడ్డిలో ఏ ఐ పీ కే ఎం ఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సభ అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ పీ కే ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, సి పి ఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ , ఏ ఐ పీ కే ఎంఎస్ నాయకులు చల్ల రాజు , రావుల నాగేశ్వరరావు , మేక రామనాథం , పొట్లపల్లి కృష్ణ , కోడం సీతారాములు, గుమ్మడి ఎర్రయ్య , గుమ్మడి సరోజిని , అనసూర్య , సీత , సమ్మక్క , సత్తిరెడ్డి, సక్రు , రాము , రమణ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**-టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి..ఐదు బృందాలుగా విభజించి తనిఖీలు**




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో అధికారులు ఐదు బృందాలుగా విడిపోయి కార్యాలయంలోని పలు విభాగాలలో తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగంపై ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. భవన అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, ఫైళ్ల ప్రాసెసింగ్‌లో అవినీతి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సంబంధిత ఫైళ్లు, రికార్డులు, కంప్యూటర్ డేటాను అధికారులు పరిశీలిస్తున్నారు. కార్యాలయంలో ఉన్న అధికారుల వివరాలు సేకరించడంతో పాటు పలు కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అవకతవకలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఏసీబీ తనిఖీలతో జిహెచ్ఎంసి కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, అధికారులు సోదాలు పూర్తి చేసిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.




నిర్మల్ : లోకల్ గైడ్: ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి జూపల్లి, ఆదిలాబాద్ కలెక్టరేట్ నుంచి, ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలన్న ఉద్దేశ్యంతో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు, అన్ని శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ లను పరిష్కరించాలని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యారోగ్య కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన, అరైవ్ అలైవ్ కార్యక్రమం, తదితర కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సంయుక్త భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ముథోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు ప్రతి గిరిజన బిడ్డ ఆచరించాలి - ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు**




భద్రాచలం : లోకల్ గైడ్ :ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ మన భారతదేశమని, అందులో కారణ జన్ముడు, బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్ రావు అన్నారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ, భద్రాచలం నియోజకవర్గ ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీవో బీ రాహుల్ ముఖ్య అతిథిగా హాజరై బంజారా కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి భోగ్ బండారో, వింతీ కార్యక్రమాలు బంజారా సోదరుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ జాతి ఐక్యత కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత్ సేవాలాల్‌ను ఆరాధిస్తారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జంతుబలికి తీవ్రంగా వ్యతిరేకి అని, తల్లిదండ్రులను, మహిళలను గౌరవించాలని ప్రజలకు బోధించారని అన్నారు. ప్రకృతిని, వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవ జన్మ సార్థకమవుతుందని ఆయన సూచించారని తెలిపారు. సంఘ సంస్కర్తగా, ప్రకృతి ప్రేమికుడిగా, ఆధ్యాత్మిక గురువుగా, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడిగా, జాతి ఉద్ధారకుడిగా సేవాలాల్ మహారాజ్ నిలిచారని పేర్కొన్నారు. భారతదేశంలో దాదాపు 10 కోట్లకు పైగా జనాభా కలిగిన బంజారా సమాజం ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుంటుందని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీవో బీ రాహుల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ, గురు నానక్, గౌతమ బుద్ధుల వంటి మహనీయులు ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచేందుకు చేసిన సేవల మాదిరిగానే, లంబాడి బంజారా తెగల అభివృద్ధి కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి అపారమని అన్నారు. కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు, రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వరకు ఉన్న బంజారా జాతి అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. దేశంలోని గోరు బంజారాలకు స్ఫూర్తినిచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ అని పేర్కొన్నారు. సంచార జీవితం నుంచి బంజారా తెగలను తండా జీవన విధానం వైపు మళ్లించారని తెలిపారు. మద్యం, మాంసాహారాన్ని మాన్పించేందుకు ప్రయత్నించారని, బంజారా సమాజ అభివృద్ధి కోసం దేశమంతటా సంచారం చేసి ప్రజలకు హితబోధ చేశారని అన్నారు. బ్రిటిష్ కాలంలో కూడా మత మార్పిడులను వ్యతిరేకించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు. ఆయన 18వ శతాబ్దానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15, 1739న అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని సేవాగడ్ (రామచంద్రపురం) గ్రామంలో జన్మించిన ఆయన అహింస, శాంతి, మానవత్వం వంటి విలువలను ప్రజలకు బోధించారని చెప్పారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని, మహిళలను గౌరవించాలని ప్రజలకు ఉపదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివ నాయక్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పీవీటీజీ అధికారి గన్యా, బంజారా సంఘం నాయకులు భూక్యా రంగా, లకావత్ వెంకటేశ్వర్లు, బన్సీలాల్, మోహన్ లాల్, గోవింద్, భూక్యా రంజిత్, రాందాస్, భూక్య సాయి కౌశిక్, నాగులు, వంకుదోత్ కృష్ణ, బిక్ష, సైదులు, శీతల నాయక్, మోహన్ నాయక్, కోటి, జుంకీలాల్, సీతయ్య నాయక్, మదన్ నాయక్, మదర్, బంసీలాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మహిళా సంఘాల బలోపేతానికి భవన నిర్మాణం

## పెద్దగుండ్ల తండలో మహిళా సంఘం భవనానికి భూమి పూజ

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది :

మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ మార్చి 6(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం పెద్దగుండ్ల తండ గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకుంటున్నారని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక భవనం అవసరం ఉండటంతో ఈ భవన నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గ్రామాల్లో మహిళలు ఐక్యంగా పనిచేస్తే గ్రామాభివృద్ధి వేగంగా జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల భాగస్వామ్యం పెరిగితే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీను నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి శైలజ, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, మాజీ వార్డు సభ్యుడు శంకర్, దీప్లా, బాబు, దేవ్య, ఆంగోత్ దేవుల నాయక్ , శ్రీను, కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గీతంలో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ ను లాంఛనంగా ప్రారంభించిన

-మహీంద్రా సీనియర్ జీఎం అనిల్ కుమార్ మహేంద్రకర్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లో ఏర్పాటు చేసిన రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాబొరేటరీలను జహీరాబాద్ లోని మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్లాంట్ అధిపతి, సీనియర్ జనరల్ మేనేజర్ (తయారీ) అనిల్ కుమార్ మహేంద్రకర్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ల్యాబ్ భావనను ప్రశంసిస్తూ, విద్యాభ్యాసాన్ని పారిశ్రామిక అవసరాలతో అనుసంధా నించడం ఎంతో అవసరమన్నారు. గీతం విద్యార్థులకు నిపుణుల ఉపన్యాసాలు, ఆచరణాత్మక శిక్షణ అందించేందుకు మహీంద్రా సంస్థ నుంచి ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను పంపుతామని తెలిపారు. అలాగే విద్యార్థులు తమ ప్లాంట్‌ను సందర్శించి పరిశ్రమల పని తీరును ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆహ్వానించారు. గీతంతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న మహేంద్రకర్, గీతం అధ్యాపకు లు తమ ప్లాంట్‌లో ఫ్యాకల్టీ ఇంటర్న్‌షిప్ కోసం శిక్షణ పొందడం ద్వారా పరిశ్రమలపై లోతైన అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, కోర్ ఇంజనీరింగ్ మాజీ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి పాల్గొని, ఈ ల్యాబ్‌ను విద్యార్థులు పరిశోధనలు, ఆవిష్కరణలకు వినియోగించు కోవాలని సూచించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్, ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, స్మార్ట్ తయారీ రంగాలలో ఆచరణాత్మక శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, రోబోటిక్స్-ఏఐ లాబొరేటరీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ.కిరణ్ కుమార్ సమన్వయం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.




మిర్యాలగూడ మార్చి 6 (లోకల్ గైడ్ తెలంగాణ )తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 6 నుండి ప్రారంభమై జూన్ 12 వరకు 99 రోజుల పాటు అమలు చేయబడుతుంది. ఈ కార్యక్రమాన్ని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి, నోడల్ అధికారి పి. నాగరాజు ప్రారంభించారు. ప్రిన్సిపల్ భీమార్జున రెడ్డి మాట్లాడుతూ మొదటి పదిరోజుల పాటు అనగా మర్చి 6 నుండి 15 వరకు ప్రణాళికను తయారు చేసుకొని, కమిటీల ద్వారా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విధానాలు ప్రజలకు చేరువ కావడంతో పాటు కళాశాలలు, విద్యాసంస్థల్లో సేవలను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, శుభ్రతా కార్యక్రమాలను నిర్వహించడం, పెండింగ్ ఫైల్స్, పరిపాలనా పనులను త్వరగా పూర్తి చేయడం, కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు కళాశాల ఆవరణను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు శ్రీనివారావు, స్వప్న , ఎన్.సి.సి. సి.టి.ఒ. నరేష్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం.



మిర్యాలగూడ మార్చి 6 (లోకల్ గైడ్,తెలంగాణ)మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలి కార్యక్రమం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు విజయవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించిన ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్న పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కౌన్సిలర్స్ కి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం ఖండించాలి

## ముడి చమురు, ఆయిల్ దోపిడీ కోసం ఇరాన్ పై యుద్ధం

అమెరికాకు భయపడి మౌనం వహించిన మోడీ

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు.




వైరా:లోకల్ గైడ్ :సామ్రాజ్యవాద దురంకారంతో డాలర్ ఆధిపత్యం కొనసాగించడానికి, ప్రపంచ సహజ వనరులను దోచుకోవడానికి అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధోన్మాదం ఖండించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు జనరల్ బాడీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో మచ్చా మణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఆయిల్ సంపద కోసం అమెరికా, ఇజ్రాయిల్ , ఇరాన్ మీద చేస్తున్న దాడుల వలన పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, సామ్రాజ్యవాదం బరితెగింపుతో అణుబూచిని కారణంగా చూపి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులకు తెగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. చమురు, ఇతర వనరులు దోచుకోవడమే లక్ష్యంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించి, 1948లో ఇజ్రాయిల్ అనే 'టెర్రరిస్ట్' దేశాన్ని ఏర్పాటు చేసిందని, అప్పటినుండి పశ్చిమ ఆసియాలో రక్తపాతం సృష్టిస్తున్నదని, పాలస్తీనాలో జాతిహననానికి కూడా అమెరికా కారణమైందని అన్నారు. పశ్చిమాసియాలో ముడి చమురు, ఆయిల్, గ్యాస్ లాంటి ఖనిజ వనరులు కలిగి ఉండటం, మంచి రవాణా మార్గాలు ఉండటం వలన ఈ ప్రాంతం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మార్కెట్ గా ఎదిగిందని, ఎగుమతి, దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉందని. దీని ప్రాముఖ్యత రిత్యా అమెరికా తన రాజకీయ, ఆర్థిక అవసరాలు తీర్చుకోవటం కోసం మారణకాండను సృష్టిస్తున్నదని అన్నారు. అమెరికా ప్రభుత్వం విదేశాలలో తనకు ఏమాత్రం అధికారం లేనిచోట తన అవసరాల కోసం, తనకు అనుకూల ప్రభుత్వాలను సృష్టించుకుని, పరాయి దేశాల మీద, ప్రభుత్వ నేతల మీద, ఆ దేశ ప్రజల మీద, ప్రజా సంస్కృతుల మీద దాడులు, యుద్ధాలు చేస్తోందని. అలాగే ఆయా దేశాల సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను చిన్నాభిన్నం చెస్తుందని విమర్శించారు. భారతదేశానికి మిత్ర దేశంగా వున్న ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నా మోడీ నోరు మెదపక పోవడం దారుణమన్నారు. అమెరికాకు భయపడి ప్రధాని మోడీ ఏమీ మాట్లాడటం లేదని విమర్శించారు. యుద్ధం వల్ల పశ్చిమసియాలో పనిచేస్తున్న కోటి మంది భారతీయుల ఉపాధి పోయే అవకాశం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధాన్ని నివారించడానికి భారత ప్రధాని మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణ...




మధిర, మార్చి 06 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా లో భాగముగా ఈ రోజు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత,వైస్ చైర్మన్ కోన ధని కుమార్,వార్డు కౌన్సిలర్లు 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగినది. ముందుగా ప్రజాప్రతినిధులు,అధికారులు, ఎస్.హెచ్.జి మహిళల తో ప్రారంభ సభ నిర్వహించుకోని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.ఈ ప్రణాళిక లో 10 థీమ్ లలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్,డి.ఈ.ఈ నరేష్ రెడ్డి,టీ.పీ.ఎస్ శ్రీనివాస రావు,మేనేజర్ ఉదయ్ కుమార్, శానిటేషన్ సిబ్బంది,మెప్మా ఆర్పీ లు,మరియు ఆఫీసు సిబ్బంది,పాల్గొన్నారు....

# భూమి పూజా కార్యక్రమంలో పాల్గొ న్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ మార్చి 6 (లోకల్ గైడ్ తెలంగాణ ) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 30వ వార్డ్ కౌన్సిలర్ ఆలగడప విజయ కుమారి గిరిధర్ నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం కు వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులందరికీ నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాయించు నరసింహ సత్యనారాయణ మురళి తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన కౌన్సిలర్



నారాయణపేట మార్చి 6(లోకల్ గైడ్) నారాయణపేట మున్సిపాలి టీ ఒకటవ వార్డు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న దని అన్నారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీకార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్



నారాయణపేట మార్చి 6(లోకల్ గైడ్) పారిశుధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు.శుక్రవారం ఒకటవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బంది,ప్రజలు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్డుపై వేయకుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది పారిశుద్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,2వ వార్డు కౌన్సిలర్ సౌజన్య,మేనేజర్ అజీమ్,సూపర్వైజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన

# కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



నారాయణపేట మార్చి 6(లోకల్ గైడ్) నారాయణపేట పట్టణంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెంది న చంద్రకళ మరణించ దంతో శుక్రవారం వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య అంత్యక్రియల కోసం తనవంతు ఆర్థిక సహాయంఅందజేశారు.చంద్రకళ మృతికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల,పెన్నులు పంపిణీ



నారాయణపేట మార్చి 6:(లోకల్ గైడ్)నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుక్రవారం అంగన్వాడీ టీచర్ ఆవుటి ఉషారాణి వసంత కుమార్ దంపతులు 82 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పెన్నులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పరీ క్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పాఠశా లకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. విద్యా ర్థులకు పదవ తరగతి చాలా కీలకమైనదని మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నత విద్యకు గట్టి పునాది అవుతుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో పదో తరగతి ఉత్తీర్ణులై తమకిష్టమైన టువంటి కోర్సును ఎన్నుకొని జీవితంలో రాణించాలని అన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు భారతి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ప్యాడ్లను పెన్నుల ను పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు మధుసూదన్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ నర్సింలు ప్రతాప్ నిర్మల శశిరేఖ శ్రీదేవి, వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

## తేగడ గ్రామ యువతకు వాలీబాల్ కిట్ అందజేత

## క్రీడల ప్రాధాన్యంపై ఉపాధ్యాయుడు మీడియం రామకృష్ణ సందేశం




భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల పరిధిలో ఉన్న తేగడ గ్రామ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయుడు మీడియం రామకృష్ణ వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు.క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, పోటీ భావనలను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉండటంతో పాటు జీవితంలో విజయాలను సాధించే లక్షణాలు అలవడతాయని అన్నారు. గ్రామ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు. వాలీబాల్ కిట్ అందజేసిన ఉపాధ్యాయుడు మీడియం రామకృష్ణకు యువత కృతజ్ఞతలు తెలిపారు.

# వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి06(లోకల్ గైడ్ న్యూస్):ఎన్జీవో కాలనీ వెంకటేశ్వర స్వామి వారి దక్షిణ గోపుర నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే..శుక్రవారంవికాస్ నగర్, హనుమకొండ.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 59 వ డివిజన్ వికాస్ నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వరఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో అభయాంజనేయ స్వామి పునఃప్రతిష్ట మహోత్సవం కూడా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే నాయిని పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం 58వ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దక్షిణ గోపుర నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భూమి పూజలో పాల్గొని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 'నితీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లొద్దు'




పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయడంపై జేడీయూ కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నితీశ్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించాలని కోరుతున్నారు. పట్నాలోని జేడీయూ పార్టీ కార్యాలయం ఎదుట పోస్టర్లు పెట్టి మరీ నితీశ్ కుమార్‌కు కార్యకర్తలు విజ్ఞప్తులు చేశారు. ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తూ, ప్రజాస్వామ్యంలో ఆత్మగౌరవాన్ని తక్కువ చేయడాన్ని ఇక సహించబోమని పేర్కొన్నారు. ఇన్నాళ్లు నితీశ్ కుమార్‌కు మద్దతు తెలిపిన వారే ఇప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టర్లు సైతం పెడుతుండడం గమనార్హం. కాగా, నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ఆ సమయంలో ఆయన వెంటే ఉన్నారు. బిహార్‌లో బీజేపీ నేత ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జరుగుతోంది. దీనిపై విప?క్షాల నుంచి కూడా విమర్శలు వస్తున్నాయి. బీజేపీపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. నితీశ్‌పై బీజేపీ కుయుక్తులు చేసిందని, '2025 సే 30 ఫిర్ సే నితీశ్' అనే ఎన్నికల నినాదానికి విరుద్ధంగా వ్యవహరించిందని చెప్పారు. నితీశ్ సీఎం కుర్చీలో 6 నెలలకంటే ఎక్కువ ఉండరని తాము ముందే చెప్పామని అన్నారు. మరోవైపు, నితీశ్ కుమార్ మళ్లీ జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ఆయన సీఎంగా పదవిలో ఉన్న కాలాన్ని బిహార్ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా పేర్కొన్నారు. ఎన్నో పదవుల్లో నితీశ్ కుమార్ సుదీర్ఘ రాజకీయ జీవితం కొనసాగించినా ఆయనపై ఏ మచ్చా పడలేదని అమిత్ షా అన్నారు.

## 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్




బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించింది. అసెంబ్లీ సమావేశాల్లో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. మొబైల్ వినియోగంతో కలిగే దుష్ప్రభావాలను సిద్ధరామయ్య ప్రస్తావించారు. పిల్లలపై మొబైల్స్ దుష్ప్రభావం నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పిల్లలకు సోషల్ మీడియాను దూరం చేయడానికి బ్యాన్ చేసినట్లు సీఎం తెలిపారు. ఆస్ట్రేలియాలో మైనర్లకు సోషల్ మీడియాపై నిషేధం ఉండగా.. ఫిన్లాండ్, యూకే కూడా అమలుకు కసరత్తు చేస్తున్నాయని ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. కాగా, సోషల్ మీడియాతో ప్రయోజనాలే కాదు.. అనర్థాలూ పొంచి ఉన్నాయి. ఆ ప్లాట్‌ఫారమ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను చూడటం, వేధింపులకు గురికావడంతో పిల్లల మానసిక ఆరోగ్యం దెబ్బతింటోందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఈ అంశాన్ని పలు దేశాలు ఇప్పుడు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ చట్టం అమలు చేసింది. ఆస్ట్రేలియా కంటే ముందే.. అమెరికాలోని పలు రాష్ట్రాలు స్థానిక చట్టాల ద్వారా నియంత్రిస్తున్నాయి. ఆస్ట్రేలియా పిల్లలకు సోషల్ మీడియాను దూరంగా ఉంచే నిర్ణయాన్ని అమలు చేస్తోంది. ఈ స్ఫూర్తితో.. యూరోపియన్ యూనియన్ అంశాన్ని పరిశీలిస్తోంది. మరి కొన్ని దేశాలు ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాయి.

## కుప్పకూలిన సుఖోయ్ యుద్ధ విమానం.. ఇద్దరు పైలట్లు మృతి



న్యూఢిల్లీ: అసోంలోని కార్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సుఖోయ్ సు-30 ఎంకేఐ యుద్ధ విమానంతో కమ్యూనికేషన్ కట్ అయినట్లు అధికారులు ?ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై భారత వాయుసేన పూర్తి వివరాలు తెలిపింది. ఆ యుద్ధ విమానం కుప్పకూలిపోయిందని, భారత వాయుసేనకు చెందిన ఇద్దరు పైలట్లు మృతి చెందారని చెప్పింది. మృతి చెందిన పైలట్లు స్క్వాడ్రన్ లీడర్ అనుజ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పుర్వేశ్ దురాగ్కర్‌గా అధికారులు గుర్తించారు. "భారత వాయుసేనకు చెందిన సిబ్బంది అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ దుఃఖ సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం" అని వాయుసేన ఎక్స్ లో తెలిపింది. సుఖోయ్ సు-30 ఎంకేఐ శిక్షణ మిషన్‌లో ఉండగా జోర్హాట్ వాయుసేన స్థావరం నుంచి ఎగిరిన కొద్ది సేపటికే కనిపించకుండా పోయింది. అది కుప్పకూలిన ప్రాంతం అక్కడి నుంచి సుమారు 60 కిలోమీటర్లు దూరంలో ఉంది. నిన్న రాత్రి 7.42 గంటలకు దానితో కమ్యూనికేషన్ కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. సుఖోయ్ సు-30 ఎంకేఐ రెండు సీట్లు ఉండే, మల్టీరోల్, దీర్ఘ శ్రేణి యుద్ధ విమానం. రష్యా విమాన తయారీ సంస్థ సుఖోయ్ దీన్ని అభివృద్ధి చేసింది. ప్రస్తుతం భారత వాయుసేన అవసరాల కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లైసెన్స్‌తో దీనిని తయారు చేస్తోంది. భారత వాయుసేన వద్ద 260కి పైగా సుఖోయ్ సు-30 ఎంకేఐ యుద్ధ విమానాలు ఉన్నాయి.

## రాజీనామా చేసి ఇంట్లో కూర్చోండి.. రోజా ఫైర్

**అమరావతి,:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆమె మాట్లాడుతూ.. రాజకీయాల్లో ఉన్న నాయకులు ప్రజలకు మంచి చేయాలని, అది చేయలేకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని హితవుపలికారు.. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని ఇప్పటికే పలుమార్లు చెప్పినా కూడా కొంతమంది నాయకులు ఇంకా అదే విధంగా మాట్లాడుతున్నారని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు... సీబీఐ ద్వారా వచ్చిన రిపోర్ట్‌లో జంతు కొవ్వు కలిసిందనే ఆరోపణలు అసత్యమని పేర్కొన్నారు. ఇక, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, హోం మంత్రి స్థాయిలో ఉన్న నాయకులు కూడా దిగజారి మాట్లాడుతున్నారని చంద్రబాబు, పవన్ కల్యాణ్, అనితపై ఫైర్ అయిన రోజా.. ప్రజలు ఈ విషయాలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. శాసన మండలిలో చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తి కులం, మతం గురించి మాట్లాడటం చాలా దిగజారిపోయిన చర్య అని ఆమె విమర్శించారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు కులం, మతం చూడకుండా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే దానిపైనే దృష్టి పెట్టాలని సూచించారు. మంత్రి అచ్చెన్నాయుడుపై కూడా రోజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా మాట్లాడాలని.. కానీ, అచ్చెన్నాయుడు ఎప్పుడైనా సక్రమంగా మాట్లాడారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఆలయాల ప్రతిష్టను దెబ్బతీయే విధంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని రోజా ఆరోపించారు. ముఖ్యంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి టెంపుల్, శ్రీశైలం ఆలయం, అన్నవరం సత్యనారాయణస్వామి టెంపుల్.. వంటి ప్రసిద్ధ ఆలయాల ప్రతిష్ట దెబ్బతినేలా మాట్లాడటం సరైంది కాదన్నారు. లడ్డూ వ్యవహారంపై తప్పు చేయలేదని భావిస్తే చర్చకు రావాలని రోజా సవాల్ విసిరారు. ఈ అంశాన్ని దారి మళ్లించడానికి కుల ప్రస్తావన తీసుకురావడం సరైంది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రోజా వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను, దేవాలయాల ప్రసాదాన్ని ఉపయోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని ఆమె సూచించారు.


# అణ్వస్త్ర రాశులు!

### దేశాల వద్ద పోగు పడ్డ అణుబాంబులు

### ఇప్పటిదాకా 9 దేశాల వద్ద అణుపాటవం

### 5,459 అణు వార్‌హెడ్లతో టాప్‌లో రష్యా

### అమెరికా వద్ద 5,277 అణ్వాయుధాలు




ఇరాన్‌తో అమెరికా అణు చర్చలు చెప్పుకోదగ్గ పురోగతి సాధిస్తున్నా లెక్కచేయకుండా అధ్యక్షుడు ట్రంప్ దానిపై ఉన్నట్టుండి యుద్ధానికి తెర తీశారు. ఆ దేశం ఎన్నటికీ అణ్వస్త్రాలను తయారు చేయకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఉన్నపళంగా ఇరాన్‌పై అంత స్వేచ్ఛగా దాడికి దిగగలిగారంటే దానివద్ద అణు బాంబులు లేకపోవడమే కారణమని చెప్పవచ్చు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిన రష్యాపై మాత్రం ట్రంప్ ఎంతగా కత్తులు నూరినా, నాలుగేళ్లుగా కఠిన ఆంక్షలు తదితర చర్యలకే పరిమితమయ్యారే తప్ప ఎన్నడూ యుద్ధానికి దిగే సాహసం చేయలేదు. ఆ దేశం వద్ద అపారంగా పోగుపడ్డ అణ్వాయుధ నిల్వలే అందుకు ప్రధాన కారణమన్నది బహిరంగ రహస్యం. ఈ నేపథ్యంలో ప్రపంచంలో అణుపాటవమున్న దేశాలెన్ని, వాటి వద్ద ఎన్ని అణ్వాయుధాలున్నాయి అన్నది ఓసారి చూస్తే... అణ్వస్త్ర దేశాల జాబితాలో అగ్రాసనం అమెరికా, రష్యాలదే. ప్రపంచంలోని మొత్తం అణుబాంబుల్లో 90 శాతానికి పైగా ఈ రెండు దేశాల వద్దే పోగుపడ్డాయి! ఆ రెండింట్లో సంఖ్యాబలం రీత్యా రష్యాదే పైచేయి. అమెరికా వద్ద 5,277 అణు బాంబులుంటే రష్యా వద్ద ఏకంగా 5,459 దాకా పోగుపడ్డాయి! అమెరికా తన అణ్వాయుధాలను బెల్జియం, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, టర్కీల్లో కూడా మోహరించి ఉంచడం విశేషం! రష్యా కూడా తన అణ్వాస్త్రాల్లో కొన్నింటిని మిత్ర దేశం బెలారస్‌లో ఉంచింది. ఇతర అణ్వస్త్ర దేశాల్లో ఇజ్రాయెల్, ఉత్తర కొరియా వద్ద ఉన్న అణుబాంబుల సంఖ్యపై కచ్?చతమైన స్పష్టత లేదు. ఇజ్రాయెల్ వద్ద కనీసం 200 అణు బాంబుల తయారీకి అవసరమైన అన్ని వనరులూ ఉన్నట్టు చెబుతారు. ఆ దేశం ఇప్పటికే 90 అణు బాంబులను తయారు చేసిందని అంచనా. ఉత్తర కొరియా కూడా 50 అణు బాంబుల తయారీకి అవసరమైన యురేనియం తదితరాలను పలు మార్గాల సేకరించి ఉంచుకున్నట్టు రక్షణ నిపుణులు చెబుతున్నారు. అణు పాటవమున్న మొత్తం 9 దేశాల వద్దా కలిపి 12,341 అణు బాంబులున్నట్టు ఫెడరేషన్ ఆఫ్ ఆటమిక్ సైంటిస్ట్స్ 2025 నివేదిక చెబుతోంది. వాటిలో 9,600కు పైగా అణు వార్‌హెడ్‌లు ఏ క్షణంలోనైనా ప్రయోగించేందుకు సిద్ధంగా ఆయా దేశాల సైన్యం నియంత్రణలో ఉన్నట్టు సమాచారం. అయితే ప్రచ్ఛన్నయుద్ధ కాలంతో పోలిస్తే ఇది చాలా తక్కువే కావడం విశేషం. ఆ సమయంలో ప్రపంచ దేశాలన్నింటి దగ్గరా కలిపి ఏకంగా 70 వేల పై చిలుకు అణు వార్‌హెడ్‌లు పోగుపడ్డాయి!

**అణ్వస్త్రాలున్న దేశాలు**


| దేశం | అణ్వస్త్రాలు | అణుపరీక్షలు |
|---|---|---|
| రష్యా | 5,459 | 715 |
| అమెరికా | 5,277 | 1,030 |
| చైనా | 600 | 45 |
| ఫ్రాన్స్ | 290 | 210 |
| ఇంగ్లండ్ | 225 | 45 |
| భారత్ | 180 | 6 |
| పాకిస్తాన్ | 170 | 2 |
| ఇజ్రాయెల్ | 90 | 1 |
| ఉత్తర కొరియా | 50 | 6 |

# మార్క్ 48.. నిశ్శబ్ద మృత్యువు

### శ్రీలంక సమీపంలో ఇరాన్ యుద్ధనౌకను జలసమాధి చేసింది ఈ టోర్పెడోనే

### వందల కిలోల వార్‌హెడ్‌తో దాడిచేసే సామర్థ్యం

### రెండో ప్రపంచయుద్ధం తర్వాత తొలిసారిగా ఉపయోగించిన అమెరికా



అమెరికా నావికాదళం అమ్ములపొదిలోని మరో సముద్రగర్భ అస్త్రం విశేషాలు తాజాగా ఇరాన్ యుద్ధనౌకపై దాడి ఘటనతో వెలుగులోకి వచ్చాయి. దాని పేరు మార్క్48. జలాంతర్గామి నుంచి ప్రయోగించి ఈ టోర్పెడోకు అమెరికా నావికాదళం 'మార్క్ 48'అనే పేరుపెట్టింది. ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా'యుద్ధనౌకను కూల్చడం ద్వారా రెండో ప్రపంచయుద్ధం తర్వాత తొలిసారిగా ఒక శత్రునౌకను టోర్పెడోతో జలసమాధి చేశామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించడంతో ఇప్పుడు మార్క్48పై చర్చ మొదలైంది.

### దశాబ్దాలుగా నిశ్శబ్ద సేవ..

అమెరికా నేవీ ఆధీనంలో సేవలందించే జలాంతర్గాముల్లో ప్రస్తుతం మార్క్ 48 టోర్పెడోలను ఉపయోగిస్తున్నారు. తొలిసారిగా 1972లో దీనిని తయారుచేశారు. తర్వాత పలుమార్లు నవీకరించారు. ఇప్పుడు మార్క్48 ఏడీక్యాప్(అడ్వాన్స్‌డ్ కేపబిలిటీ) వేరియంట్‌ను వాడుతున్నారు. ఇందులో ఆధునీకరించిన ఎలక్ట్రానిక్, గైడెడ్, ప్రొపల్షన్ వ్యవస్థలు ఉన్నాయి. ఒక్కో టోర్పెడో 21 అడుగుల చుట్టుకొలతతో 19 అడుగుల పొడవు ఉంటుంది. దీని బరువు ఏకంగా 1,700 కేజీలు. యాక్టివ్, పాసివ్ సోనార్‌లతో ఇది పనిచేస్తుంది. ఆగి ఉన్న యుద్ధనౌకతోపాటు వేగంగా వెళ్తున్న యుద్ధనౌకలను ఇది లక్ష్యంగా చేసుకుని గురిచూసి పేల్చేయగలదు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఎలాంటి శబ్దం లేకుండా దూసుకెళ్లడం దీని ప్రత్యేకత. ఒక్కో టోర్పెడో తయారీకి రూ.38.48 కోట్లు ఖర్చవుతుంది. శత్రువుల నౌకలను ఎదురుగా 'హల్'భాగాన్ని ఢీకొట్టకుండా అడుగు భాగానికి వెళ్లి ఢీకొట్టి పేలిపోతుంది. దీంతో నౌకఅడుగుకు భారీ రంధ్రం పడుతుంది లేదా ముక్కలు చెక్కలు అవుతుంది. దీంతో నౌక వేగంగా సముద్రజలాల్లో మునిగిపోతుంది. భారీ మందుగుండు పేలడంతో నౌక అడుగున ఒక పెద్ద గాలిబుడగ ఏర్పడుతుంది. దీంతో నౌక మరింత వేగంగా మునిగిపోతుంది. ఒకవేళ పాక్షికంగా దెబ్బతిన్నా కీలక వ్యవస్థలు విఫలంకావడంతో ఎదురుదాడి చేయలేక చేతులెత్తేస్తుంది.. గైడెన్స్ వైర్‌తో ఇది అనుసంధానమై ముందుకు దూసుకుపోతుంది. ఒకవేళ వైర్ తెగిపోయినా ఆటోమోడ్‌లో పనిచేస్తూ పని చక్కబెడుతుంది. డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్, అల్గారిథమ్‌లతో ఇది పనిచేస్తుంది. అత్యంత లోతైన, సంక్లిష్టమైన సముద్ర జలాల్లోనూ ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది అమెరికా నావికాదళంలోని లాస్ ఏంజెలెస్, సీఉల్ఫ్, ఒహాయో, వర్జీనియా తరగతి బాలిస్టిక్ మిస్సైల్ జలాంతర్గాముల్లోనూ ఈ టోర్పెడోలను అమర్చారు యుద్ధనౌకలతోపాటు శత్రుదేశ జలాంతర్గాములను వెంటాడి దాడిచేయగలదు 'శ్రీలంక సమీప సముద్రజలాల్లో ఉన్న ఇరాన్ యుద్ధనౌకపైకి కేవలం ఒక్క టోర్పెడోనే ప్రయోగించాం. భారీ యుద్ధనౌకను జలసమాధి చేయడానికి ఇలాంటి నిశ్శబ్ద మృత్యువు ఇదొక్కటి చాలు"అని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డేన్ కెయిన్ వ్యాఖ్యానించారంటే దీని సామర్థ్యం ఏమిటో ఇట్టే తెల్సిపోతుంది ముఖ్యంగా అణుఇంధనంతో నడిచే జలాంతర్గాములను నాశనం చేసేందుకు ఈ టోర్పెడోను డిజైన్‌చేశారు. సోవియట్ రష్యా సాంకేతికతకు దీటుగా ఎంకే37,

# వేట్లపాలెం దోషులెవరు?




అంటించి వదిలేస్తే చాలు నింగిలోకి దూసుకెళ్తూ, ఆ వెంటనే ఆకాశాన్ని దేదీప్యమానం చేస్తూ, నక్షత్రాలు రాలుస్తూ, రంగురంగుల పొగలు కక్కుతూ, చిత్రమైన ధ్వనులు చేస్తూ అబ్బురపరిచే బాణాసంచా తయారీ ప్రాణాంతకమైన పరిశ్రమ. అక్కడ పనిచేయటం నిప్పుతో చెలగాటం. చిన్న ఏమరుపాటు సైతం పెను నష్టానికి కారణమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా వేట్లపాలెం సమీపంలో శనివారం మిట్టమధ్యాహ్నం ఒక బాణాసంచా గోడౌన్‌లో రెండు గంటల పాటు నిరంతరాయంగా జరిగిన పేలుళ్ల పర్యవసానంగా ఇంతవరకూ 22 మంది ప్రాణాలు కోల్పోయిన ఉదంతం భద్రత, పర్యవేక్షణల్లో మరోసారి మన డొల్లతనాన్ని చాటింది. పేలుడు ధాటి ఏ స్థాయిలో ఉందంటే... శరీర భాగాలు ఛిద్రమై విసిరేసినట్టు పడ్డాయి. కేవలం నలుగురు మాత్రమే ఉండాల్సిన ఘటనాస్థలిలో పేలుడు సమయంలో 45 మంది ఉన్నారని అంటున్నారు. ఈ ఉదంతంలో మరో 11 మందికి గాయాలయ్యాయి. ఇంత జరిగాక అక్కడకు పోయిన మంత్రులు నమోదైన సంఖ్యకు మించి పనివారిని అక్కడుంచారనీ, పరిమితి కన్నా ఎక్కువగా పేలుడు పదార్థాలు నిల్వ చేశారనీ, అధికారుల పర్యవేక్షణ లేనేలేదనీ చెబుతున్నారు. ఇవన్నీ తమ పాలన నిర్వాకమేనని... జరిగిన విషాదంలో తమకూ నైతిక బాధ్యత ఉంటుందనీ వారికెవరు చెప్పాలి? కార్మిక శాఖ పట్టించుకోదు. పోలీసు నిఘా ఉండదు. అగ్నిమాపక విభాగానికి అసలే పట్టదు. ఆ రోడ్డు పక్కనుంచి తరచూ మంత్రులు, వారి అనుచరగణం రాకపోకలు సాగిస్తున్నా, పొలాల మధ్యలో అక్కడ సాగుతున్న కార్యకలా పాలేమిటన్న ఆరా ఉండదు. కనీసం అధికారుల్ని అడిగి తెలుసుకుందామన్న స్పృహ కూడా ఉండదు. ఇక ఇటువంటి ఘోరాలు చోటుచేసుకోవటంలో ఆశ్చర్యమేముంది? ఇలాంటి ఘటనల్ని ప్రమాదాలంటాం గానీ... నిజానికి అవి ఉద్దేశపూర్వకమైన నిర్లక్ష్యం కారణంగా దాపురించే ఘోరాలు. నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పుడు వాటి అమలును పట్టించుకోవాల్సిన బాధ్యత ఎవరిది? అందుకే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయటం, పర్యవేక్షించటంలో విఫలమైన ఉన్నతాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవటం వంటివి తప్పనిసరి చేయాలి. కానీ అలాంటివేమీ జరగటం లేదు. నిబంధనలకేం... చాలా ఉన్నాయి. బాణసంచా తయారీ కేంద్రం చుట్టూ 9 మీటర్ల మేర ఖాళీ స్థలం ఉండాలనీ, ఆ కేంద్రంలో నిర్దిష్టమైన ఉష్ణోగ్రత, తేమ ఉండాలనీ, షెడ్ల నిర్మాణానికి వినియోగించే సామగ్రి కనీసం రెండు గంటలపాటు అగ్నిని నిరోధించగలగాలనీ, బాణసంచా పనిలో ఉండేవారు ప్రత్యేక శిక్షణ పొంది ఉండాలనీ, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పాటించాల్సిందేమిటో అవగాహన కలిగి ఉండాలనీ నిబంధనలు చెబుతున్నాయి. ఇంకా ప్రాథమిక వైద్య సదుపాయం, అగ్నిమాపక సిలెండర్లు, అయిదు ట్రక్కుల పొడి ఇసుక, నీరు నింపిన బకెట్లు అందుబాటులో ఉంచాలి. కానీ ఇవన్నీ అమలవుతున్నాయో లేదో చూసేదెవరు? దేశంలోని బాణసంచా పరిశ్రమల్లో చిన్నవో, పెద్దవో తరచు ప్రమాదాలు జరుగు తూనే ఉన్నా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటంలో, కార్మికుల భద్రత గురించి శ్రద్ధ చూపటంలో నిర్లక్ష్యమే రాజ్యమేలుతోంది. ప్రమాదం జరిగినప్పుడల్లా ప్రదర్శించే హడా విడి మరికొన్ని రోజులకే కనుమరుగవుతుంది. మళ్లీ మరొకటి జరిగేవరకూ అంతా సవ్యంగానే ఉందన్న భ్రమ ఆవరిస్తుంది. సాధారణ సమయాల మాటెలా ఉన్నా కనీసం పండు గలు, శుభకార్యాల సమయాల్లోనైనా బాణసంచా పరిశ్రమలపై దృష్టిపెట్టాలన్న ఇంగిత జ్ఞానం అధికార యంత్రాంగంలో లోపిస్తోంది. డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు రోజుకు దాదాపు 12 గంటలసేపు పనిచేయిస్తారు. కార్మికులు ఊపిరి తీసుకోవటానికి కూడా వ్యవధి చిక్కనంతగా పనిలో ఉంటారు. సరిగ్గా అప్పుడే ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. వేట్లపాలెం ఉదంతమైనా పాలకుల కళ్లు తెరిపించాలి. అధికారులు నిర్ణీత వ్యవధిలో క్రమం తప్పకుండా బాణసంచా తయారీ కేంద్రాలను సందర్శించేలా, లోటుపాట్లు గుర్తించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు ఏర్పరచాలి. కార్మిక శాఖ, పోలీసు, అగ్నిమాపక, విభాగాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలి. వాటిమధ్య సమన్వయం ఉండాలి. ఇవేమీ లేకుండా మీడియా కోసం ఆగ్రహావేశాలు నటించటం వల్ల ప్రయోజనం ఉండదు.

## మార్కండేయ ట్రస్ట్ భవనం లో ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నట్లు నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవ యువ యూత్ క్లబ్ మరియు మానవ సేవే మాధవ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో ఈ వేదికను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. మహిళలు కేవలం కుటుంబాన్ని నడిపించే శక్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, రాజకీయాలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేస్తూ దేశాభివృద్ధికి దోహదపడుతున్నారని కొనియాడారు.ఈ వేడుకల్లో భాగంగా సేవా భారతి విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మహిళల ప్రతిభను ప్రతిబింబించేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. వేదికను అందించిన శ్రీ మార్కండేయ ట్రస్ట్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం.




లోకల్ గైడ్/బంట్వారం: వికారాబాద్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మారక ద్రవ్యాలు (డ్రగ్స్) పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం శుక్రవారం బంట్వారం మండల కేంద్రంతో పాటు తోరుమామిడి, సాల్బతపూర్, రొంపల్లి గ్రామాల్లో నిర్వహించారు.నార్కోటిక్ డ్రగ్స్ డీఎస్పీ బిక్షపతి రావు,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు, విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకురావాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఆట సామగ్రి, వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మహిళా సీఐ సరోజిని, బంటారం ఎస్సై విమల, ఎస్ఐ అనిత, ఎస్ఐ శ్వేత, అబ్కారీ ఎస్ఐ రేఖ, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థులు, యువత తదితరులు,పాల్గొన్నారు.

## కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): భవన నిర్మాణ కార్మిక రంగంలో పనిచేసే కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాల రక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యురాలు కాత్రావత్ కవిత తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ మాణిక్యము కాలనీలో బి సి డబ్ల్యూ యూనియన్ అధ్యక్షులు మేస్త్రి వెంకటేష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల హక్కులు సంక్షేమ పథకాల రక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు . రాష్ట్రంలో భవన నిర్మాణ ఇతర రంగాల కార్మికులు సంక్షేమ మండలిలో తప్పని సరిగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారికి పెళ్లి ప్రసూతి కానుకగా 30 వేల రూపాయలు, శాశ్వత అంగవైకల్యానికి 4 లక్షలు, సహజవరణానికి రెండు లక్షలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆధారంగా అందుతాయని వీటిని కార్మికులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెక్కాడితే గాని పూట గడవని పరిస్థితి కార్మికులది. కనుక ఈ ఇన్సూరెన్స్ కార్డు చేయించుకోవడం వలన కొంతవరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది అని అన్నారు. అలాగే మార్చి 8వ తేదీ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఒకరోజు ముందుగానే అంటే 7వ తేదీన సిఐటియు జిల్లా ఆఫీసులో జరగబోయే శ్రామిక మహిళ సమావేశానికి మహిళలు తప్పనిసరిగా హాజరు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ అంజి రామారావు మదనమ్మ మంజుల దివ్య వెంకటేష్ శివ రామప్ప భీమ్రాయ్ లక్ష్మి కొండారెడ్డి శంకర్ చిన్నమ్మ మాధవ మేస్త్రి మొదలవు కార్మికులు పాల్గొన్నారు

## 99 రోజుల కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నిర్వహించిన 99 రోజుల సన్నహగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, మార్చి 06:(లోకల్ గైడ్)99 రోజుల కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా యంత్రంగం అనే ఏర్పాట్లు చేసి పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 99 రోజుల ప్రోగ్రాం సన్నాహక కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని అన్నారు. ప్రతి అధికారికి నిర్దిష్టంగా బాధ్యతలు అప్పగించామన్నారు. సర్పంచ్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించి 99 రోజుల కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమం తర్వాత ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించే దిశగా పెద్దపల్లి జిల్లాలో కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధన దిశగా పెద్దపెల్లి జిల్లాలో అవసరమైన చర్యలు మంత్రివర్యుల సూచనలు ఆదేశాల మేరకు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ వెలుగుమట్ల నిర్వాసితుల ఇండ్ల సాధన కోసం పోరాడుతాం

-వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు ..

బుర్రి ప్రసాద్. పొన్నం వెంకటేశ్వరరావు. సిద్దినేని కర్ణాకర్..




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , మార్చి 6 : ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములలో గత 13 సంవత్సరాల నుండి ఇండ్లు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజల పై వారి ఇండ్లపై అర్థాంతరంగా అరాచకంగా వందలాదిమంది పోలీస్ బలగాలతో 100 మంది రెవెన్యూ అధికారులతో ప్రభుత్వం జిల్లా మంత్రుల ఆదేశం మేరకు 24వ తారీఖు తెల్లవారుజామున 5 గంటల నుండి బుల్డోజర్లు పొక్కులేనతో ఇల్లులన్ని నేలమట్టం చేయటం ఆ ప్రజలందరినీ నిరాశులు చేయడం దుర్మార్గపు చర్యని వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం ప్రకటించింది ఈరోజు




తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెరుగు సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం మంచిగంటి మీటింగ్ హాల్లో జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్రె ప్రసాద్ , జిల్లా కార్యదర్శి పొన్న వెంకటేశ్వరరావు , బికేఎంయు జిల్లా కార్యదర్శి సిద్దినేని కర్ణాకర్, ఎమ్మెల్యే మాస్ లైన్ రైతు కూలీ సంఘం లింగయ్య పాల్గొని మాట్లాడుతూ వెలుగుమట్లలో భూదాను భూములలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్న వ్యవసాయ కూలీలు పేద ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా మంత్రుల నాయకత్వంలో పోలీస్ బలగాలతో నీళ్లను కూల్చివేయటం సరైంది కాదని. 2014లోనే భూదాన్ యజ్ఞ బోర్డ్ వారికి అర్హత పత్రాలు ఇచ్చిందని దాని అనుగుణంగా వారికి ఆ ప్రాంతం ప్రభుత్వం మాలిగాయాలు కల్పించి రోడ్లు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించి పక్కా గృహాలు నిర్మాంచాల్సిన ప్రభుత్వం. నిట్ట నిలువున ఇళ్లను నేలమట్టం చేయటం దుర్మార్గపు చర్య. అసలు భూదాన్ బోర్డు కు ఈ స్థలం 1951 లో కలవల రాజారాం అనే వ్యక్తి 62 ఎకరాల భూమిని ఇవ్వటం జరిగింది. బోధన భూమి అంటేనే పేద ప్రజలకు ఇ ల్లు లేని వారికి నిన్న నిర్మాణం చేసి వారికి గూడు కల్పించటం ఇది ప్రభుత్వ భూమి దాత ఇచ్చిన భూమి పేదలకు అన్ని రకాల హక్కులు ఉన్న భూమి అలాంటి భూమిపై కొంతమంది రియల్ ఎస్టేట్లో కన్ను పడి అధికారుల ప్రభుత్వ పాలకుల సహకారంతో ఆక్రమాలు చేసుకుంటూ 31 ఎకరం ఆక్రమణ చేశారు మిగిలిన భూమిలో పేదలు ఇల్లు నిర్మించుకున్నారు అలా వారికి అన్ని హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వం ఈనెల 24వ తేదీ ఆ భూమిని ఆక్రమించుకోవటం తప్పుడు చర్య నేడు ఆ నిరుపేదలందరూ నిరాశలై చల్లా చెదురుగా కుటుంబాలు పడి ఉన్నాయి వారి నిర్మించుకున్న మట్టి ఇల్లులు రేకులీలు చిన్నపాటి పక్కా ఇల్లులు మొత్తం నేలమట్టమై వస్తువులన్నీ కూడా నాశనమైపోయాయి ఎలాంటి ఆధారాలు లేకుండా అన్ని కోల్పోయి విగత జీవులుగా ఉన్నారు. అట్టివారిని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడుతుంది తక్షణమే అదే భూమిలో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సర్వం కోల్పోయిన వారికి నష్టపరిహారం కల్పించాలని తక్షణమే లక్ష రూపాయలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి వారి హక్కు నువ్వు సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని అదే భూదాన్ భూమి వెలుగుమట్ల లోనే ఒక్కొక్కరికి 100 గజాల స్థలం ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణం చేయాలని మౌలిక వసతులు కల్పించాలని. సర్వం నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేయడం జరిగింది. ఈ అంశాలపై తొమ్మిదో తేదీన ఖమ్మం కలెక్టర్ గారిని కలిసి ఈ విషయాలు తెలియజేయాలని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి లేఖలు రాయాలని. అన్ని వ్యవసాయ కార్మిక సంఘాలు జిల్లాలోని ప్రయాసంగాలు నిర్ణయం చేయడం జరిగింది. ఇంకా ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై విక్రం, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ , బొంతు రాంబాబు , ఐద్వా జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ , ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ , బొడ్డు మధు, ఉర్దూ సంఘాల నాయకులు , పెద్ద బీరవెల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరావు, బోడబట్ల సుదర్శన్ , కొండ కర్ణాకర్ , అన్నారు వెంకటేశ్వర్లు , ప్రజాసంఘాల నాయకులు ఎస్ కే మీరా , బండారు రమేష్ , నాగుల్ మీరాన , బేగం, భాగం అజిత, గద్దల రత్తమ్మ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాయకులు పాపినేని రామనర్సయ్య , పడిగల నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు , తన్నీరు కృష్ణ, అర్జునరావు , బంధం శ్రీనివాసరావు , బట్టు పురుషోత్తం, ప్రజానాట్యం మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సదానందం , ఇటికల లెనిన్, మొర్రి మేకల వెంకన్న, నరేష్, వెంకట్రావ్ , ఎర్రుపాలెం వెంకట్ రాములు , తూము సుధాకర్, గురవయ్య , నిర్మల వెంకటేష్, కేశవ్ గాని ఉపేందర్ , కూరపాటి శ్రీను , వెలుగుమట్ల బోధన్ నిర్వాసితులు కొమరమ్మ తోడేటి మంగమ్మ , గరిడేపల్లి వెంకటేశ్వర్లు , షేక్ అమీన్ పాషా తదితరులు పాల్గొన్నారు .

# గత ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు గొర్రెలు, బర్రెలు, చేపలు ఇచ్చింది. అలా కాదు చెప్పులు కొట్టుకునే జాతికి రాజ్యాన్ని నడపాలి,

ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలి -రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో మీరా కుమారి ఎలా పనిచేశారో అలాంటి స్ఫూర్తితో పని చేస్తా - సీఎం రేవంత్ రెడ్డి.

.శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో ( లోకల్ గైడ్ ): గత ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని, ఆయా వర్గాలకు బర్రెలు, గొర్రెలు కాదు చెప్పులు కుట్టే జాతి బిడ్డలు ఈ రాజ్యాన్ని నడపాలి ఐఏఎస్ ఐపీఎస్ ఇంజనీర్లు లాయర్లు ఇతర స్థానాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వం మీది మీరంతా కోరుకునే ప్రజా పాలన రావాలి, ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి మన ప్రభుత్వాన్ని తెచ్చుకున్నామన్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు. అక్రమ కేసులు, అక్రమ సంపాదనతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న వారు ఒక వైపు, చచ్చినా సరే ఎన్నికల్లో గెలవాలని చిత్తశుద్ధి తో మేం చేసిన ప్రయత్నమేనన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని శిల్పాకళా వేదికలో మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ సదస్సులో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది. ఈ పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు, తర్జనభర్జనలు జరిగాయి. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను.మీరు కొట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మంద క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచానన్నారు. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆ నాటి పాలకులు సండ్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే




పాత్రలు ఇష్టం. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నేరవేర్చాడు. నేను కూడా అదే మిత్రధర్మాన్ని నిర్వర్తించానన్నారు. మాదిగలకు నేను అండగా నిలబడ్డాను. ఘటోత్కచుని కుమారుడు బర్బరీకుడు.. బలహీనుల పట్ల నిలబడి కొట్లాడటం అనే గొప్ప లక్షణం ఉన్నవాడు. వర్గీకరణ లో న్యాయం ఉంది, మీరు బలహీనులు కాబట్టే నేను మీకు అండగా నిలబడ్డానని తెలిపారు రాజకీయపరమైన ఒత్తిడి వచ్చినా మాదిగల పక్కన నిలబడ్డాను, నా ప్రయత్నంలో మంత్రి వర్గ సహచరులు, అధికారులు సమయస్ఫూర్తిని చూపించి అండగా నిలబడ్డారని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రం మనదేనన్నారు. వర్గీకరణ అన్ని సమస్యలకు పరిష్కారం చూపించకపోచ్చు అయితే ప్రమోషన్లు, ఉన్నత విద్య, భూములు , లిడ్ క్యాప్ భూములను కాపాడుకోవడం వంటి సమస్యలను పరిష్కరించడం పెద్ద విషయం కాదు. ముందుండి సమస్యలను పరిష్కరిస్తున్నప్పుడు వెనుక నుంచి జరిగే దాడులను మీరు ఆపాలని పిలుపునిచ్చారు. వెనక నుంచి జరిగే దాడుల విషయంలో మీ జాతి నాకు అండగా ఉండాలన్నారు. ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు నా ప్రభుత్వ ఉద్యోగులేనని నమ్ముతున్నానన్నారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకున్నాం. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రతిపేద వాడికి రేషన్ కార్డు అందాలంటే మీరు కష్టపడి పని చేయాలి. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి కోసం పేదలు ఎదురు చూస్తున్నారు. అత్యంత వెనుకబాటు తనంలో మాదిగ జాతి ఉంది. ప్రభుత్వ. ఉద్యోగులు వాళ్లకు అండగా ఉండాలి. సంక్షేమం, అభివృద్ధిని అందించాలన్నదే మా సంకల్పం. ప్రతి నెల 1000 మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు.. నెలకు 1000 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తోంది.. అయినా సమన్వయం చేసుకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం.ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులది. అక్రమాలను అరికట్టి ఖజానా కు నిధులు తీసుకువస్తే పది మందికి సహాయం అందుతుంది.. గతంలో జాగీరుదారులు, జమీందార్ల దగ్గర వేలాది ఎకరాల భూములు ఉండేవి. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది. పంచడానికి ప్రభుత్వం దగ్గర భూములు లేవు. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు పరిమితంగా ఉంది.దారిద్ర్య రేఖ లో ఉన్న జాతి ముందుకు నడవాలంటే విద్య అవసరం.నా దగ్గర ఉన్న విద్యా శాఖలను ప్రక్షాళన చేస్తున్నాను.నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు కాస్మోటిక్ , డైట్ ఛార్జీలు పెంచాం.విద్య ఒక్కటే మీ జీవితంలో మార్పు తీసుకువస్తుంది. అవకాశం వస్తే పది మందికి సాయం చేస్తారనే మంచి పేరు మీరు, నేను తెచ్చుకోవాలి.మీ జాతి కోసం ఏం చేయాలో అన్ని చేస్తాం.మీ హక్కులను చట్టబద్దం చేసి కాపాడుతాం.చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీదన్నారు. గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చింది..చెప్పులు కుట్టుకొమ్మని చెప్పింది. బర్రెలు,గొర్రెలు , చేపలు కాదు.. చెప్పుకుట్టుకున్న జాతి ఈ రాజ్యాన్ని నడపాలి. కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు కావాలి. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి అని ఆయన అన్నారు.నా శక్తి ఉన్నంత వరకు మీకు సాయం చేస్తాను. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మీరాకుమార్ ఎలా పనిచేశారో అలాంటి స్ఫూర్తితో పనిచేస్తా. ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడు రేవంత్ మాదిగ, బీసీలు రేవంత్ యాదవ్, వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇస్తే రేవంత్ ముదిరాజ్ అని, సిక్కులు సర్దార్ రేవంత్ అని అసదుద్దీన్ కు సాయం చేశానని రేవంతుద్దీన్ అని నన్ను అన్నారు. ఎలా పిలిచినా ఇబ్బంది లేదు. నేను అందరి వాడిని సీఎంగా వచ్చిన అవకాశాన్ని పది మంది కి సహాయం చేయడానికే అని భావిస్తున్న వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మీ జాతికి చేయూత ఇచ్చినప్పుడే నాకు నిజమైన సంతోషం కల్గుతుందనీ అన్నారు.

## HPV టీకా ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచం కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 6:గర్భాశయ క్యాన్సర్ నుండి బాలికలను రక్షించేందుకు హ్పూవ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) పురస్కరించుకొని 14 సంవత్సరాల బాలికలకు ఎంపిక చేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో హ్పూవ టీకాను ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో హ్పూవ వ్యాక్సినేషన్‌కు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని జిల్లా ఆసుపత్రి గజ్వేల్, జిజిహెచ్ సిద్దిపేట, ఏరియా ఆసుపత్రి దుబ్బాక, సీహెచ్‌సీ నంగునూరు, చేర్యాలు, హుస్నాబాద్‌లలో 14 సంవత్సరాల బాలికలకు ఈ టీకాను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ టీకా పూర్తిగా సురక్షితమైందని, రుతుస్రావం జరుగుతున్నప్పటికీ తీసుకోవచ్చని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని చెప్పారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మార్చి 31 వరకు తమ పిల్లలకు టీకా వేయించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్





సిద్దిపేట జిల్లా బ్యూరో(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 6:దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో ఉన్న పాత పెండింగ్ ఫైళ్లను త్వరగా క్లియర్ చేయాలని, క్లియర్ చేసిన అనంతరం ఫోటోగ్రఫీ తీసుకుని డాక్యుమెంట్ చేయాలని మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు. అలాగే 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాల వివరాలు ప్రజలకు తెలిసేలా ఆసుపత్రి బయట బ్యానర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్‌లను పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన అడ్డగోడ ఐలయ్య

-12 నెలల్లోనే స్లాబ్ లెవల్లో పూర్తి

-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , మార్చి 6 : కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో పిట్టల మధు రమాదేవి దంపతుల ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న శుభ సంతోషం లో గృహప్రవేశ ఆహ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ, మాజీ సోసైటీ , దేవస్థాన చైర్మన్ కారేపల్లి పంచాయతీ ప్రజల్లో చేరగని ముద్ర వేసుకున్న వ్యక్తి , మంచికి మారుపేరు తెచ్చుకున్న , చిన్న పెద్ద తేడా చూపకుండా ప్రేమతో పలకరించే స్నేహాశీలి అయినటువంటి నాయకుడు అడ్డ గోడ ఐలయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మధు రమాదేవి దంపతులకు ఆశీస్సులు అందజేసి....



మాట్లాడుతూ మన ప్రియతమా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో రేగులగూడెం గ్రామ పంచాయతీ మొత్తం లో 18 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనవి. అందులో మొత్తం ఇండ్లు స్లాబ్ లెవల్ కంప్లీట్ అయినై మిగత ఇండ్లు కూడా త్వరలోనే గృహప్రవేశం జరుపుకొనే క్రమంలో మా అభిమాన నాయకుడు మా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆహ్వానం అందించి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఓ పండుగల నిర్వహించడం జరుగుతుంది అనీ అడ్డగోడ ఐలయ్య ( ఐలన్న ) అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిట్టల వెంకటేశ్వర్లు ( ఇస్తారు ), రెడ్డబోయిన రాంకోటి, అడపా వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని సన్మాన కార్యక్రమం విద్యుత్ ఎంప్లాయిస్




ఖమ్మం మార్చి 06 (లోకల్ గైడ్): ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని సన్మాన కార్యక్రమం విద్యుత్ ఎంప్లాయిస్ ద్వారా నిర్వహించబడినది సన్మాన కార్యక్రమానికి ఖమ్మం నుండి ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ తరపున ఎమ్మార్ టి,డి ఈట్రాన్సకో అంజయ్య, ఎన్పీడీసీఎల్ ఏ.డి.ఈ అంబోజి కిరణ్ చక్రవర్తి, సగ్గుర్తి రామారావు, కుక్కల రామారావు, రామకృష్ణ,ఏ.ఈ సగ్గుర్తి అనిల్,ట్రాన్సక్ ఎంప్లాయిస్ కే.కిషోర్ అనిల్ రామకృష్ణ విజయరాజు,బాబురావు,రవి,శీను,రాజేష్,కిరణసురేష్,మసి వెంకటేశ్వర్లు,కుక్కల వెంకటేశ్వర్లు, సత్తి,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,గద్దల విజయరాజు, పాల్గొన్నారు...

## పది పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే.కే.కృష్ణ.

.10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన కే.కే. కృష్ణ.



లోకల్ గైడ్, జిల్లేడు చౌద రిగూడెం: కష్టపడి విద్యను అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తమ ఫలితాలను సాధించి తమను కన్న తల్లిదండ్రులకు అలాగే తమ గ్రామ,ప్రాంతానికి మంచి పేరు తేవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.కే, కృష్ణ ఆకాంక్షించారు.ఉమ్మడి మండలంలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సంధర్బంగా కే.కేకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఎదుర్కొని ఏకాగ్రతతో పరీక్షలను రాయాలని సూచించారు.పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఉన్నత విద్యకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు.విద్యార్థులుకష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని వారు విద్యార్థులను కోరారు.పరీక్షల సమయంలోపరీక్ష ప్యాడ్లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని వారన్నారు.చాలా గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు దినసరి కూలీ పనులను చేస్తూ కుటుంబ భారాన్ని ముందుకు సాగిస్తుంటారన్నారు. అలాంటి విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని కే.కే కృష్ణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు చౌడపురం ప్రభాకర్, ఆంజనేయులు, అమర్నాథ్ రెడ్డి, నర్సింలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జహంగీర్,మల్లేష్ గౌడ్,అక్రమ్ ,రవి, నరేందర్, మహేందర్ ప్రసాద్, ముట్పూర్ ఉన్నత పాఠశాల, కే.జీ.వి.పి. కొందుర్గు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, గురుకుల పాఠశాలతో పాటు ఇంద్రనగర్ ,చౌదరి గూడెం పెద్ద ఎల్కిచర్ల,పాఠశాల ఉపాధ్యాయులు,స్థానిక నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కల్లకుంట కాలనీ పాఠశాల ఆకస్మిక తనిఖీ -జిల్లా ప్రధాన న్యాయమూర్తి



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి 6:తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మార్గదర్శకాలు మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి కె. సాయి రమాదేవి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, కల్లకుంట కాలనీ, సిద్దిపేటలో ఆకస్మిక



తనిఖీతో పాటు లీగల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు ఎఫ్ఏసీ సెక్రటరీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీ ఎన్. సంతోష్ కుమార్ పాల్గొని పాఠశాల తరగతి గదులు, పరిసరాలు పరిశీలించారు. స్కూల్ సిబ్బంది విధులకు సకాలంలో హాజరవుతున్నారా అన్న విషయాన్ని అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా తనిఖీ చేశారు. అలాగే బాత్రూములు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించారు.మధ్యాహ్న భోజన నాణ్యత, వంటగది పరిసరాలు మరియు నిల్వలో ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి పిల్లలకు కల్పిస్తున్న వసతులు బాగున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లులపై కొరడా.........4 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు 21 రైస్ మిల్లులపై పంచ నామాలు,

సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు..... మిగిలిన 3 రైస్ మిల్లులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు కు చర్యలు.... రెవెన్యూ అధికారులు



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి మార్చ్ 6 :కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2021- 22, 2022-23 రబి మార్కెటింగ్ సీజన్ 2023- 24 కాలంలో ప్రభుత్వానికి అందజేయవలసిన కష్టం మిల్లింగ్ రైస్ సరఫరా లో మొత్తం 56 రైస్ మిల్లులు బకాయిలు అయినట్లు గుర్తించబడింది పరిమాణం 39, 362 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ నిబంధన ప్రకారం బకాయిల పరిమాణం పై 25% జరిమానా విధించబడుతుంది.అందువల్ల రైస్ మిల్లు జరిమానా తో కలిపి మొత్తం వసూలు చేయవలసిన పరిమాణం 49, 203 మెట్రిక్ టన్నులు, ఈ మొత్తం మెట్రిక్ టన్నులలో ఇప్పటివరకు 28 రైస్ బిల్లుల నుండి 14,120 మెట్రిక్ టన్నులు వసూలు చేయబడింది. మిగిలిన 35, 082 మెట్రిక్ టన్నుల సుమారు ఒక 126 కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ ఇంకా సంబంధిత రైస్ మిల్లుల నుండి వసూలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే నాలుగు రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి 21 రైస్ మిల్లులపై పంచ నామాలు నిర్వహించబడినవి సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసుల్లో నమోదు చేయుటకు దరఖాస్తులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన మూడు రైస్ పుల్లలపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించిన చివరి తేదీ 16- 02 -2026 తో ముగిసిన అనంతరం అదనంగా 21 రైస్ మిల్లులు 24,623 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ సరఫరా లో బకాయిలు ఉన్నట్లు గుర్తించబడింది సుమారు దీని అంచనా విలువ 94. 89 కోట్ల రూపాయలు కాగా ఈ కేసుల్లో పంచ నామాలు నిర్వహించబడినవి సంబంధిత మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయబడినవని తెలంగాణ సివిల్ సప్లై కమిషనర్ హైదరాబాద్ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇకపై బకాయిలు రికవరీ చేయుటకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం సమాంతరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. సీఎంఆర్ లావాదేవీలలో ఏవైనా అక్రమాలు లేదా తేడాలు గమనిస్తే వాటిని అత్యంత తీవ్రంగా పరిగణించి సంబంధిత రైస్ మిల్లర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అధికారులు తెలిపారు కాబట్టి సంబంధిత రైస్ మిల్లర్లు పెండింగ్లో ఉన్న సీఎంఆర్ బకాయిలను తక్షణమే చెల్లించాలని లేనియెడల చట్టపరమైన రెవెన్యూ రికవరీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

## సి ఎన్ ఎ పి ఎస్ ఒలింపియాడ్స్ లో ఖమ్మం జమ్మిబండ నారాయణ విద్యార్థుల ప్రతిభ

సిఎన్ ఏపీఎస్ చరిత్రలోనే ఇదొక సువర్ణాధ్యాయము



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : దేశవ్యాప్తంగా జరిగిన సి ఎన్ ఎ పి ఎస్ 2025 - 26 ఫలితాల్లో ఖమ్మం జమ్మిబండ నారాయణ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు . 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించిన వివిధ విభాగాల్లో విద్యార్థులు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జమ్మిబండ నారాయణ పాఠశాల కీర్తిని చాటారు . ముఖ్యంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సైన్స్ ఒలింపియాడ్ విభాగంలో మన బ్రాంచ్ విద్యార్థులు సాధించిన అద్భుత ర్యాంకులలో ఖనక్ శర్మ 3వ తరగతి ఆల్ ఇండియా 12వ ర్యాంక్ మరియు రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ , సామినేని యశ శ్రీ 3వ తరగతి ఆల్ ఇండియా 14వ ర్యాంక్ మరియు రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ , సురభి శయన్ 3వ తరగతి ఆల్ ఇండియా 18వ ర్యాంక్ మరియు రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంక్ లు సాధించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే సినాప్స్ ఒలింపియాడ్స్ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని తెలిపారు . పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల విజయం కోసం అందిస్తున్న సిఓ స్పార్క్ , ఒలింపియాడ్ , ఇ-టెక్నో వంటి ప్రత్యేక శిక్షణ మరియు అత్యున్నత స్థాయి మెటీరియల్ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు . భారతదేశంలో విద్యా రంగంలో నారాయణే నెం.1 అని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని అన్నారు . సిఎన్ ఏపీఎస్ చరిత్రలోనే ఇదొక సువర్ణాధ్యాయమని ఆయన కొనియాడారు . ఈ అద్భుత విజయం సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మరియు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ఏజీయం మరియు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా స్వపరిపాలన ఉత్సవం



నారాయణపేట మార్చి 6లోకల్ గైడ్ :నారాయణపేట మండలం కోటకొండ పి ఎం శ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన ఉత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించి విశేషంగా ఆకట్టు కున్నారు.ఎచ్ ఎం గా శ్రీలత, ఎం ఈ ఓ గా నందిని, డిప్యూ టీ ఈ ఓ గా సోనూ,డి ఈ ఓ గా నిహారిక,కలెక్టర్ గా ఆరా ధ్య,ఆర్ జె డి గా పావని,పి ఈ టి గా నంద కిషోర్ వ్యవహరించి ఆకట్టుకున్నా రు.ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు సునీ త,ఉపాద్యాయులు పాల్గొన్నా రు.

## వికారాబాద్ లో ఓం సాయి ఇంటర్నెట్ షాపు గొప్ప ప్రారంభం

నెట్ షాపును ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓం సాయి ఇంటర్నెట్ షాపును మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ శుక్రవారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనందం మాట్లాడుతూ.... యువత స్వయం ప్రతి రంగాలలో ఎంచుకొని అభివృద్ధి దిశగా పయనించాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని పాస్పోర్ట్ ఆఫీస్ ఆపోజిట్ బాల్ భవన్ పక్కన ఓం సాయి ఇంటర్నెట్ ప్రారంభించారు. యువత ఉద్యోగుల కోసం ఎదురు చూసి నిరుద్యోగులుగా మారకుండా స్వయం ప్రతి రంగాలను ఉపాధి అవకాశాలను రాణించి ఉపాధి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓం సాయి ఇంటర్నెట్ ప్రోపరేటర్ అశోక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 26వ వార్డు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యుత్ ఉద్యోగుల ఘన సన్మానం




ఖమ్మం, మార్చి 06 (లోకల్ గైడ్ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నుండి విద్యుత్ ఉద్యోగుల తరపున పలువురు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. వారిలో ఎమ్ఆర్‌టీ డీఈ ట్రాన్స్ కో అంజయ్య, ఎన్‌పీడీసీఎల్ ఏడీఈ అంబోజి కిరణ్ చక్రవర్తి, సగ్గుర్తి రామారావు, కుక్కల రామారావు, రామకృష్ణ, ఏఈ సగ్గుర్తి అనిల్, ట్రాన్స్‌కో ఉద్యోగులు కే. కిషోర్, అనిల్, రామకృష్ణ, విజయరాజు, బాబురావు, రవి, శీను, రాజేష్, కిరణ్, సురేష్, మాసి వెంకటేశ్వర్లు, కుక్కల వెంకటేశ్వర్లు, సత్తి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గద్దల విజయరాజు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని సన్మానిస్తూ విద్యుత్ శాఖ అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న చర్యలను ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## ఆర్థిక నేరాలపై అవగాహన



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి06(లోకల్ గైడ్ న్యూస్):సిపి సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు సిసిపిఎస్ ఎసిపి కలకోట గిరి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై బి. శివకుమార్ హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, శివకుమార్, కానిస్టేబుల్ సంయుక్తంగా ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం కొరకు సెల్ఫోన్లో సోషల్ మీడియా ద్వారా మరియు హోంజాబ్ పేరుమీద ఫేక్ అకౌంట్లో ద్వారా ఫేక్ వాట్సాప్ ద్వారా జరుగుచున్న నేరాలను నిరోధించడం కొరకు వారికి అవగాహన కల్పించడం కొరకు చెన్నై షాపింగ్ మాల్ లో సుమారుగా 75 మంది మహిళలకు సైబర్ నేరాలు మరియు ఫ్రాడ్ ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

## ప్రపంచ ఊబకాయం దినోత్సవం సందర్భంగా వాకథాన్ భద్రకాళి ట్యాంక్‌బండ్ వద్ద మెడికవర్ హాస్పిటల్ నిర్వాహణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 06(లోకల్ గైడ్ న్యూస్) :ప్రపంచ ఊబకాయం దినోత్సవం సందర్భంగా వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రకాళి ట్యాంక్‌బండ్ వద్ద వాకథాన్ నిర్వహించారు. ఊబకాయం వల్ల వచ్చే ప్రమాదాలు, ఆరోగ్యకర జీవనశైలి, క్రమమైన శారీరక వ్యాయామం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా వాకర్స్, ఆరోగ్య నిపుణులు, ఫిట్‌నెస్ అభిరుచి గల వ్యక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మెడికవర్ హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది వాకథాన్‌లో పాల్గొని ప్రజలు ఆరోగ్యకరమైన అలవాట్లు, జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రోత్సహించారు.ఈ వాకథాన్‌కు మెడికవర్ హాస్పిటల్ నిపుణులు సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మోదాని, పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజాన్, ఫిజిషియన్ డాక్టర్ అరుణ్ కుమార్ తదితర వైద్య బృందం నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఊబకాయం పెరుగుతున్న సమస్యగా మారుతున్నదని, దీనివల్ల గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, శ్వాస కోశ సమస్యలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమయానుకూలంగా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవడం ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉచిత ఓపీ కన్సల్టేషన్ కూపన్లు పంపిణీ చేసి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అలాగే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి బరువు నియంత్రణ, పోషకాహారం, జీవనశైలిలో మార్పులపై వైద్యులు సలహాలు అందించారు. ఈ వాకథాన్, ఆరోగ్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, ఊబకాయం నివారణ, ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై అవగాహన పెంచడంలో ఇది ఒక ముఖ్య భూమికగా నిలిచిందని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.

## సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి మార్పు -పట్టణ కన్వీనర్‌గా సుంకర సుధాకర్ నియామకం



ఖమ్మం జిల్లా , కారేపల్లి : లోకల్ గైడ్ , మార్చి 6 : సీపీఎం వైరా పట్టణ కమిటీ కన్వీనర్‌గా సుంకర సుధాకర్‌ను పార్టీ పట్టణ కమిటీ నియమించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. వైరా బోడేపూడి భవన్‌లో మచ్చా మణి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతనిప్పు చలపతిరావు స్థానంలో జిల్లా కమిటీ సభ్యుడు అయిన సుంకర సుధాకర్‌ను వైరా పట్టణ కమిటీ కన్వీనర్‌గా కొనసాగుతారని సమావేశం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్99 రోజులు కార్యచరణకు శ్రీకారంమున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి**




హుస్నాబాద్, మార్చి, 6 లోకల్ గైడ్:పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అన్నారు. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, బహిరంగంగా రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించేందుకు ప్లాస్టిక్ డబ్బాలను అందించడం జరిగిందని అన్నారు. మున్సిపల్ వాహనానికి చెత్తను వేరు చేసి అందించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పట్టణ ప్రగతి ప్రణాళిక లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.అనంతరం పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బురుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్, కాశబోయిన సరిత, గడిపే సతీష్, చావుల మంజుల,పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, కిరణ్ కిరణ్ కుమార్, గాదపాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం కిరాణం అండ్ జనరల్ స్టోర్ గ్రాండ్ ఓపెనింగ్.

**-ముఖ్య అతిథులుగ కుకుడ సర్పంచ్ చిరంజీవి హాజరై రిబ్బన్ కట్ చేశారు.**

ఆదిలాబాద్; :కొమురం భీం (ఆసిఫాబాద్) జిల్లా కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోగల బెజ్జూరు మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన కళ్లెం సాయిరాం నూతనంగా కిరాణం అండ్ జనరల్ స్టోర్ షాపు ప్రారంభించారు. ఇట్టి విషయంపై ఆ యొక్క గ్రామ పెద్దలను మరియు వార్డు సభ్యులను ఆహ్వానించడం జరిగినది. క్రిస్టియన్ ఆచారం ప్రకారం ప్రార్థనల అనంతరం కుకుడా గ్రామ సర్పంచ్ తొర్రెం చిరంజీవితో రిబ్బన్ కట్ చేయించి, నూతనంగా ఏర్పరచుకున్న కిరాణం అండ్ జనరల్ స్టోర్ షాప్ ని ప్రారంభించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు కకుకుడా గ్రామ సర్పంచ్ తొర్రెం చిరంజీవిని సాలువాలో సన్మానించడం జరిగింది. తదుపరి అనంతరం కుకుడ గ్రామ సర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ, మీకు మీ గ్రామానికి మరియు ప్రజలకు అవసరమున్న వస్తువులు సరసమైన ధరలతో అందుబాటులో ఉన్న అన్ని వస్తువులు ఈ యొక్క షాపులో లభిస్తాయని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా మొహినుద్దీన్, కొమురంభీం జిల్లా ఆర్టిఐ ఆక్టివిస్టు కొట్రంగి రమేష్, మరియు వార్డు సభ్యులు ఆబిద్ ఖాన్, బోగారం శ్రీనివాస్, బుర్రి శంకర్లతో పాటు రామగిరి సతీష్, నల్ల శ్రీకాంత్, సద్మెక సత్యవన్ పత్సం తుల్సిరాం లతోపాటు, చిరు యువ డైనమిక్ యూత్ సభ్యులు, మరియు క్రిస్టియన్ మతస్థులతొ పాటు తదితరులు పాల్గొని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల శ్రమదానం..

ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మొదటి రోజు అయిన శుక్రవారం దేవరకరా మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయంలో పేర్కొని పోయిన చిత్తాచెదారని అధికారులు శ్రమ దానంచేసి తొలగించారు. కార్యాలయము శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దీపిక, ఆర్ ఐ శరత్ నాయక్, సాదత్, సంతోష్, సత్యం, రమేష్, సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

: ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 99 రోజులపాటు నిర్వహించే ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని స్థానిక సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్ కోరారు. శుక్రవారం నియోజకవర్గం పరిధిలోచిన్న చింతకుంట మండల పరిధిలో చిన్న వడ్డేమాన్ గ్రామములో ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మొదటి థీమ్ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము నిర్వహించారు. 99 రోజులపాటు నిర్వహించే ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో కష్టపడి పని చేయాలని సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్ కోరారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వట్టెం స్వప్న శివకుమార్,పంచాయితీ కార్యదర్శి కేశవులు ,ఉప సర్పంచ్ వినోద్ వార్డ్ మెంబెర్స్ దేవమ్మ,కల్పనా.చిన్నారి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శిగా రాము నియామకం..

ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శిగా దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన ఆటో యూనియన్ అధ్యక్షుడైన రామును జిల్లా ప్రధాన కార్యదర్శిగా శుక్రవారం నియమించినట్లు ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ తెలిపారు. ఆటో యూనియన్ సమస్యల పరిష్కారం కోసం రాము ఎంతో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అందుకోసం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఆయన చెప్పారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ముందు ముందు పోరాటాలు చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షములో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జిల్లా ప్రధాన కార్యదర్శి రాము తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేయండి..

అధికారులకు దిశ నిర్దేశం చేసిన మంత్రి..

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అధికారులు విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోద రాజనర్సింహ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై సమావేశాన్ని నిర్వహించి వారికి దిశ నిర్దేశం చేశారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని, వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ముందస్తుగా నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన కోరారు.99 రోజులపాటు నిర్వహించే ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, మెగా రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ కలెక్టర్ హరిప్రియ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ క్యాంప్ ఏర్పాటు.

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని పోస్ట్ ఆఫీస్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వాలు పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ క్యాంపులో ఆధార్ కార్డులో పేరు తప్పు నా కూడా మార్చడం జరుగుతుందని, అలాగే ఫోటో తప్పు ఉన్నా కూడా మార్చడం జరుగుతుందని, కొత్త ఆధార్ కార్డులు దింపడం జరుగుతుందని అధికారులు చెప్పారు. ఈ అవకాశాన్ని

## అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఆడియో సూచనలతో పాఠాలు మరింత సులభంగా అర్థమయ్యేందుకు బ్రెయిల్ లిటరసీ డివైస్ ఏర్పాటు**

**ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినితో భావోద్వేగాలకు లోనైనా కలెక్టర్**

**విద్య, భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణం**

**ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల ప్రత్యేక పాఠశాల నిర్మాణ పురోగతి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, మార్చి - 06:లోకల్ గైడ్ :అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల పాఠశాల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల ప్రతి భాగాన్ని పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, గ్రీనరీ, మొక్కలు, టైల్స్, ప్రత్యేకంగా టాయిలెట్స్, తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ రూం తదితర సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంధ పిల్లల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ప్రజావాణిలో అర్జీలు ఇచ్చినప్పుడు ఒక ఆలోచనతో అంధుల భవిష్యత్తుకు కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కార్యచరణ చేపట్టి నేడు పూర్తి దశలలో ఉన్న పనుల పట్ల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. అంధుల బ్రెయిలీ లీపి కోసం ప్రత్యేకమైక డిజిటల్ అడియో డివైజర్ ద్వారా అంధ విద్యార్థి ఉపయోగించే విధానం పరిశీలించారు. అంధ విద్యార్థిని జి. భవాని ఇలాంటి అధునాతన సౌకర్యాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసినందుకు కలెక్టర్ భావోద్వేగాలకు లోనయ్యారు. జిల్లాలో అంధ విద్యార్థులు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంధుల విద్యా అవకాశాల దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ఆడియో సూచనలతో పాఠాలు మరింత సులభంగా అర్థమయేందుకు బ్రెయిలీ లీపి చదవటం, టైప్ చేయటం, రాయటం నేర్పడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన బ్రెయిలీ లిటరసీ డివైస్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. దృష్టి, కంఠ పరిమితి ఉన్న విద్యార్థులు తామే బ్రెయిలీ నేర్చుకోవచ్చని, పాఠ్యాంశాలు, ఆట అంతర్లీన పాఠాలు ద్వారా ఆటలు, పరీక్షలు, వ్యాయామాలు ఆడియో ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించామని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన, సమతౌల్యం వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్డ్-సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఉన్నాయని తెలిపారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు, సమకూర్చమని, అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఈఈ మహేష్ బాబు, సీఎంవో ప్రణీవ్ కుమార్, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు ఉన్నారు.

## కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, మార్చి 6:- (లోకల్ గైడ్)కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలనే ఉద్దేశంతో జిల్లాలో ఉపాధ్యాయులు చేపట్టిన చర్యల వల్ల మంచి పురోగతి సాధించామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపెట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు. బట్టి పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు . పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువలో వృద్ధురాలు గల్లంతు

:శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని చర్లపల్లి గ్రామానికి చెందిన సబ్బు ఎంకవ్వ (65) అనే వృద్ధురాలు శుక్రవారం ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో గల్లంతైనట్లు గ్రామస్తులు,కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ప్రక్కన ఎంకవ్వకు చెందిన పాదరక్షలు, చేతికర్ర కనిపించడంతో ఆమె కాలువలో పడిపోయి గల్లంతైనట్లు భావిస్తున్నారు.కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేశవపట్నం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. వృద్ధురాలి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం.ఎవరైనా గుర్తించినట్లయితే 8686044569, 8688262143, 8712670774 నంబర్లకు తెలియజేయగలరు.

## సమస్యల ను పరిష్కరించడానికి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక.. ఎమ్మెల్యే జిఎంఆర్..

సమస్యలను పరిశీలించడానికి ప్రజాపాలన ప్రభుత్వము ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కేంద్రంలో 12వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ లో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డులలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కల్పించడం జరుగుతుందని ముఖ్యంగా పారిశుధ్యం, వేసవికాలంలో నీటి ఎద్దడి, విద్యుత్ స్తంభాలు, ప్రజలకు ఆరోగ్యం పట్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, తహసిల్దార్ దీపిక, ఎంపీడీవో శ్రీనివాసరావు, వైద్య అధికారి శరత్ చంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది వారు పాల్గొన్నారు.

## సివి రామన్ పాఠశాల వార్షికోత్సవం..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం సివి రామన్ పాఠశాల వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్ లో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం సభ్యులు మాట్లాడుతూ ఈ నెలలో జరిగే పదో తరగతి పరీక్ష సందర్భంగా విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సంపాదించి అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని వారు కోరారు. కష్టంతో కాకుండాఇష్టంతో చదువుకొని మంచి మార్కులు సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి కూతురి వివాహము జిల్లా కేంద్రంలోని ఏఎస్ఎన్ గార్డెన్ లో జరుగగా ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. నూతన దంపతుల జీవన దాంపత్యం నిండు నూరేళ్లపాటు కొనసాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని రైస్ మిల్ యజమాని భార్య ఆత్మహత్య

శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. రైస్ మిల్ యజమాని భార్య తణుకు స్వప్న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగట్టు గ్రామానికి చెందిన తణుకు సురేష్ మొలంగూర్ గ్రామ శివారులో రెండు రైస్ మిల్లులను నిర్వహిస్తున్నాడు.సి.ఎం.ఆర్ కింద 2021-22 సంవత్సరంలో తీసుకున్న వడ్లు తడిచిపోవడం వల్ల ప్రభుత్వానికి బాకీలు చెల్లించలేక అదే సమయంలో బ్యాంకులో తీసుకున్న అప్పులకు సంబంధించిన కిస్తీలు కూడా చెల్లించలేకపోవడంతో బ్యాంకు అధికారులు రెండు రైస్ మిల్లులను సీజ్ చేసినట్లు తెలిపారు . రైస్ మిల్లులు మూతపడటంతో కుటుంబానికి తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి.ప్రభుత్వం ఇచ్చిన గడువులో బాకీలు

## ప్రజాపాలన లో అందరిని భాగస్వామ్యులు చేయండి.

ప్రజా పాలన...ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి. ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు కు తీవ్ర గాయాలు.

**కారు ను డీకొట్టి..రెండు బైక్లు డీకొనటంతో ఘటన ఇంటర్ పరీక్షలు వ్రాసి వస్తుండుగా.ప్రమాదం. ప్రభుత్వ హస్పిటల్ ఆర్తనాదాలు...రోధనలు**

ఇంటర్ పరీక్షలు వ్రాసి బైక్ లపై వస్తున్న విద్యార్థులు.కారు ను డీకొట్టి.రెండు బైక్ లు డీకొన్న ఘటన లో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని,అనంతనగర్-నేలకొండపల్లి గ్రామాల మధ్య మూలమలుపు వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. కోరట్లగూడెం కు చెందిన బచ్చలకూరి అభిరామ్, అమ్మగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి ఉదయ్, . ఆరెగూడెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ సెకండ్ హియర్ పరీక్ష ను,వ్రాసి బైక్ పై ఇంటికి బయలుదేరారు. అదే విధంగా సదాశివాపురం గ్రామానికి చెందిన యంద్రాతి విశాల్, జె.జశ్వంత్, కొంగర గ్రామానికి చెందిన పొట్టా ఆకాష్ లు అనంతనగర్ గురుకుల పాఠశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాసి బైక్ పై నేలకొండపల్లి కి బయలుదేరారు. రెండు బైక్ లు మూలుమలపు వద్ద కు రాగానే... నేలకొండపల్లి నుంచి కారు కూసుమంచి వైపు వెళ్తుంది. కారును డీకొట్టి తప్పించే క్రమంలో రెండు బైక్ లు డీకొన్నాయి. దీంతో బైక్ లపై ఉన్న విద్యార్థులు ఎగిరిపడ్డారు. తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో బచ్చలకూరి అభిరామ్ పరిస్థితి విషమంగా ఉంది. మిగతా ఐదుగురు కూడ కాళ్లు, చేతులకు, తలకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు సృహకోల్పోవటంతో స్థానికులు పాకనాటి కన్నారెడ్డి, బచ్చలకూరి నాగరాజు తదితరులు సీపీఆర్ చేయటం, రక్తం కారకుండా గుడ్డలు చించి కట్టులు కట్టుటం. 108 వాహనం లోకి ఎక్కించి అత్యవసర పనులు దగ్గర ఉండి సేవలు అందించారు. మానవత్వం ను చాటారు. క్షతగాత్రులను తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఆయా పంచాయతీ సర్పంచ్లు పరామర్శించారు. పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలు, బంధువులు, స్నేహితులు. కాలేజీ సహచర,విద్యార్థులు. స్థానికులు హస్పిటల్ కు రావటంతో హస్పిటల్ కిక్కిరిసింది. ఆర్తనాధాలు, రోధనలతో మారుమోగింది.

## జాతీయ సదస్సు ను ప్రారంభించిన జాకీరుల్లా.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ను శుక్రవారం ఖమ్మం ఎస్ఆర్అండ్బీజీఎన్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్లా ప్రారంభించారు. తొలుత సదస్సు కు సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్..ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు లో మొదటి రోజు వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. తెలంగాణ లో ఉన్న దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యెక్క ప్రాధాన్యత ను వివరించారు. ఇలాంటి- సదస్సు వలన విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి పరిశోధనల పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ పరంజ్యోతి, ప్రొఫెసర్స్ తోటకూర రమేష్. బానోత్రెడ్డి,సూర్యానారాయణ, మోహంతీ సదస్సు కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్.రమేష్, వెంకటేశ్వరరెడ్డి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### ఖమేనీ హత్య వెనుక ఇంత జరిగిందా?
# వెలుగులోకి సంచలన రిపోర్ట్





**న్యూఢిల్లీ,:** అయతుల్లా అలీ ఖమేనీ. ఇరాన్ సుప్రీం లీడర్. అత్యున్నతమైన హోదాలో ఉన్న నాయకుడు. ప్రపంచంలో గుర్తింపు ఉన్న నేత. అలాంటి నాయకుడిని ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా అంతమొందించాయి. ఈ ఘటన ప్రపంచాన్ని ఉలిక్కి పడేలా చేసింది. ఎంతో కట్టుదిట్టమైన భద్రతలో ఉన్న ఒక నాయకుడిని గుట్టుచప్పుడు లేకుండా లేపేయడంతో ప్రపంచమంతా కలవరానికి గురి చేసింది. తాజాగా మర్డర్ వెనుక మిస్టరీ వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సంచలన విషయాలు వెల్లడించారు. 90 రోజుల క్రితమే ఖమేనీని చంపేయాలని ప్రణాళిక రచించినట్లుగా తెలిపారు. 2025 నవంబర్‌లో అంతమొందించాలని ప్లాన్ చేసినట్లుగా చెప్పారు. కానీ అప్పుడు కుదరలేదని.. జనవరిలోనైనా అమలు చేయాలనుకున్నామని.. అంతలోనే ఇరాన్‌లో అల్లర్లు మొదలయ్యాయని.. ఈ గందరగోళం మధ్య ప్లాన్ వాయిదా వేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది మధ్యలో ప్లాన్ అమలు చేయాలని ఆలోచన చేస్తుండగా ఫిబ్రవరి 28న అత్యవసరంగా ప్లాన్ అమలు చేయాల్సి వచ్చిందని వివరించారు. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో జరిగిన చాలా చిన్న, రహస్యమైన సమావేశంలో అత్యంత వేగంగా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఫిబ్రవరి చివరిలో అమెరికాతో కలిసి మొదటి గంటల్లోనే ఖమేనీని అంతమొందించినట్లుగా చెప్పారు. ఖమేనీని చంపేయడమే తమ లక్ష్యమని నెతన్యాహు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. ఇరాన్ అణు కార్యక్రమం, బాలిస్?ిక్ క్షిపణులు ఇజ్రాయెల్ ఉనికికి ముప్పు కలిగిస్తాయని ఇజ్రాయెల్ భావించిందని.. అందుకే ఖమేనీని చంపడమే తమ ముందున్న లక్ష్యంగా పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌ను పూర్తిగా నాశనం చేయగల ఆయుధాలను ఇరాన్ అభివృద్ధి చేసిందని.. అందుకే దాని మూలల నుంచే తొలగించాలని భావించినట్లుగా చెప్పారు. ఇరాన్‌లో పాలన మార్పును ఇజ్రాయెల్ కోరుకుంటోందని.. ప్రస్తుత ప్రభుత్వం కూలిపోవాలన్నారు. కొత్తగా శాంతియుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇరాన్ ఎన్నుకునే నాయకుడు.. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటాడని.. ఇజ్రాయెల్‌ను నాశనం చేసే ఏ నాయకుడిని సహించబోమని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ఇరాన్ ఇంకా అధికారాన్ని వదులుకోలేదని.. పైగా ఎదురుదాడికి దిగుతోందన్నారు. దీంతో చమురు సరఫరాలకు అంతరాయం కలిగిస్తున్నాయని చెప్పారు. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాలు కూడా భయపడుతున్నాయన్నారు. ఇరాన్ ముప్పు తొలగిపోయే వరకు దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ స్పష్టం చేశారు.

### తెలంగాణలో ఆ రైల్వే స్టేషన్‌కు మహర్దశ..
# విమానాశ్రయం తరహాలో అభివృద్ధి..



**హైదరాబాద్, :** ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న నాంపల్లి స్టేషన్‌కు కేంద్ర ప్రభుత్వం మహర్దశ కల్పించనుంది. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద ఈ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నాంపల్లి రైల్వే స్టేషన్ రూపురేఖలను పూర్తిగా మార్చేయనున్నట్లు వెల్లడించారు. 2027 చివరి నాటికి ఈ స్టేషన్ అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో అత్యాధునిక హంగులతో సిద్ధం కానుంది. దీని కోసం తొలి దశలో రూ. 327 కోట్లను రైల్వే శాఖ కేటాయించింది. ప్రయాణికులు రైల్వే స్టేషన్ నుంచి నాంపల్లి మెట్రో స్టేషన్‌కు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నేరుగా వెళ్లేందుకు వీలుగా అత్యాధునిక స్కై వాక్ నిర్మిస్తున్నారు. విలాసవంతమైన వెయిటింగ్ లాంజ్‌లు, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆటస్థలాలు , విశాలమైన మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. స్టేషన్ యొక్క చారిత్రక నిర్మాణ శైలిని దెబ్బతీయకుండానే లోపలి భాగాలను డిజిటలైజ్ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. విశాఖపట్నం మరియు హైదరాబాద్ నుంచి కొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లను పట్టాలెక్కించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కేరళ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఊరటనిస్తుంది. ఇది ప్రతి మంగళవారం ఉదయం 8:20 గంటలకు విశాఖలో బయలుదేరుతుంది. ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా రాజమండ్రి-విశాఖ మార్గంలో కొన్ని రైళ్లను (07524, 17267, 17268, 07523) ఈ నెల 9వ తేదీ వరకు తాత్కాలికంగా రద్దు చేశారు. అయితే వీరికి ప్రత్యామ్నాయంగా కాకినాడ -- విజయవాడ -- గుంటూరు మధ్య 16 చైర్ కార్ కోచ్‌లతో కూడిన ప్రత్యేక సర్వీసులను రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు.

### హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు
# నీటి సరఫరా బంద్.. ఈ ఏరియాల్లోనే..



**హైదరాబాద్, :** హైదరాబాద్ వాటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. మంజీరా ఫేజ్-3, పెద్దాపూర్ పంప్ హౌస్‌లో చేపడుతున్న మరమ్మతుల కారణంగా వచ్చే రెండు రోజులు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోనుంది. పెద్దాపూర్ పంప్ హౌస్‌లో గత 35 ఏళ్లుగా వాడుతున్న పాత హెచ్‌టీ (హై టెన్షన్) ఎలక్ట్రికల్ ప్యానెల్స్‌ను తొలగించి.. వాటి స్థానంలో అత్యాధునిక ప్యానెల్స్‌ను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు.. పెద్దాపూర్ నుంచి సింగాపూర్ వరకు ఉన్న 1600 ఎంఎం భారీ పైప్‌లైన్‌లోని ఎయిర్ వాల్వ్‌లను, అలాగే 2000 ఎంఎం పైప్‌లైన్‌లోని ఎయిర్ వెంట్స్‌ను కూడా మారుస్తున్నారు. పంపింగ్ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకే ఈ పనులు చేపట్టినట్లు బోర్డు వివరించింది. ఈ పనులు మార్చి 7, శనివారం ఉదయం 8 గంటల నుండి మార్చి 8, ఆదివారం రాత్రి 8 గంటల వరకు జరుగుతాయి. ఈ 36 గంటల పాటు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేస్తారు. మణికొండ, కోకాపేట్, నార్సింగి, మంచిరేవుల మరియు షేక్‌పేట్ పరిధిలోని కాలనీలకు నీటి సౌకర్యం ఉండదు. భోజగుట్ట ప్రాంతంలో మాత్రం చాలా తక్కువ పీడనంతో (లో ప్రెజర్) మాత్రమే నీటిని విడుదల చేస్తారు. పైన పేర్కొన్న ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని.. ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని వాటర్ బోర్డు అధికారులు సూచించారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే మళ్లీ సాధారణ స్థితికి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఏదైనా అత్యవసరమైతే స్థానిక జలమండలి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. నీటి కొరత వల్ల కలిగే అసౌకర్యాన్ని అర్థం చేసుకుని, సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు

### వర్గీకరణ పోరాటంలో నేనే మీ బార్బరికుడిని..
# రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.!



**హైదరాబాద్, :** మాదిగ సామాజిక వర్గ హక్కుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. శిల్పకళా వేదికలో నిర్వహించిన 'మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్' సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్గీకరణను అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం తనకు గర్వకారణమని చాటిచెప్పారు. గత ఇరవై ఏళ్లుగా మాదిగ వర్గీకరణ పోరాటాన్ని తాను దగ్గరుండి చూస్తున్నానని సీఎం గుర్తు చేసుకున్నారు. "నాడు అసెంబ్లీలో వర్గీకరణ కోసం గళమెత్తితే, అప్పటి పాలకులు నన్ను, సంపత్ కుమార్, సండ్ర వెంకటవీరయ్యను సభ నుంచి బయటకు గెంటేశారు. కానీ నేను మిత్ర ధర్మాన్ని మరువలేదు" అని ఆయన భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. మహాభారతంలోని కర్ణుడు, బార్బరికుడి పాత్రలను ఉదాహరణగా చూపుతూ.. బలహీనుల పక్షాన నిలబడి పోరాడటమే తన నైజమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులే ఈ పాలనకు కళ్లు , బ్రాండ్ అంబాసిడర్లు అని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలంటే అది ఉద్యోగుల చేతుల్లోనే ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం పేదలు ఆశగా ఎదురుచూస్తున్నారని, వాటిని ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ఉద్యోగులపైనే ఉందని గుర్తు చేశారు. రాబోయే 99 రోజులు ఒక దీక్షలా పనిచేస్తే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, ఒక్కరోజు పని చేయకున్నా సామాన్యులు ఇబ్బంది పడతారని సూచించారు. వర్గీకరణతో అన్ని సమస్యలు పరిష్కారం కాలేదని అంగీకరిస్తూనే, భవిష్యత్తులో అన్ని అడ్డంకులను అధిగమిస్తామని భరోసా ఇచ్చారు. "ముందుండి నేను సమస్యలను పరిష్కరిస్తాను, వెనక నుండి జరిగే రాజకీయ దాడులను మీరు చూసుకోవాలి" అని ఉద్యోగ వర్గాలకు పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ విషయంలో ఖజానా పరిస్థితిని వివరిస్తూనే, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు పలువురు మాదిగ ఎంపీలు, ఎమ్మెల్యేలు , ప్రజాప్రతినిధులు పాల్గొని మాదిగ సామాజిక వర్గ అభివృద్ధికి తమ మద్దతును ప్రకటించారు.

# నిద్రలేమి.. మహిళల్లోనే ఎక్కువ!

### ఒత్తిడి, కుటుంబ బాధ్యతలే ఇందుకు కారణం
### ఈ సమస్యతో తగ్గుతున్న ఏకాగ్రత, పనితీరు
### రెస్‌మెడ్ 2026 గ్లోబల్ స్లీప్ సర్వేలో వెల్లడి



స్పెషల్ డెస్క్: మహిళల్లో నిద్రలేమి అనేది ఒక క్లిష్టమైన ప్రజారోగ్య సమస్యగా అవతరించింది. పురుషుల కంటే మహిళలే నిద్ర విషయంలో అధికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పెరుగుతున్న మానసిక ఒత్తిడి, కుటుంబ బాధ్యతల్లో అసమానత ఈ వ్యత్యాసానికి ప్రధాన కారణాలు. ఫలితంగా నేటి కాలంలో చాలామంది భారతీయ మహిళలకు నాణ్యమైన నిద్ర అందని ద్రాక్షలా మిగిలిపోతోంది. అమెరికాలోని కాలిఫోర్నియా కేంద్రంగా మెడికల్ డివైసెస్ తయారీలో ఉన్న రెస్‌మెడ్ ఇటీవల గ్లోబల్ స్లీప్ సర్వే--2026 నిర్వహించింది. భారత్‌తోపాటు అమెరికా, చైనా, యూకే, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, బ్రెజిల్, పోలండ్, సింగపూర్, మెక్సికో దేశాలకు చెందిన 30 వేల మంది పాలుపంచుకున్నారు. ఇందులో భారత్ నుంచి 5 వేల మంది ఉన్నారు. ఈ సర్వే ప్రకారం.. నిద్రలేమి సమస్యతో 38% మంది భారతీయ మహిళలు ఇబ్బందిపడుతున్నారు. పురుషుల విషయంలో ఈ సంఖ్య 29% మాత్రమే. వంట, ఇంటి పనులు; పిల్లలు, పెద్దల సంరక్షణ.. భారతీయ మహిళల భు జాలపై సహజంగా ఉండే భారం. ఇంటి నిర్వహణకు సంబంధించిన మానసిక ఒత్తిడి దీనికి అదనం. ఇక ఉద్యోగం చేసే మహిళలైతే అటు వృత్తి బాధ్యతలనూ మోయాల్సి వస్తోంది. భిన్నమైన ప్రభావం..: సామాజిక, మానసిక ఒత్తిళ్లు స్త్రీ పురుషులపై రాత్రి నిద్ర విషయంలో ఎలా భిన్నంగా ప్రభావం చూపుతాయో ఈ సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయి. నిద్రాభంగం కావడానికి మానసిక ఒత్తిడి, ఆందోళనను ప్రధాన కారకాలుగా 42% మంది మహిళలు పేర్కొన్నారు. ఈ విషయంలో పురుషుల సంఖ్య 36% ఉంది. అంతేకాకుండా కుటుంబ బాధ్యతలు నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయని 39% మంది మహిళలు, 33% మంది పురుషులు చెబుతున్నారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన జీవితానికి స్థిర, నాణ్యమైన నిద్ర అవసరమని ప్రపంచవ్యాప్తంగా 90% మంది గుర్తించారు. ఆహారం, వ్యాయామంతోపాటు నిద్రను అత్యంత ముఖ్యమైన అలవాటుగా 44% మంది భారతీయులు పరిగణిస్తున్నారు. అయినప్పటికీ 53% ప్రజలు వారానికి నాలుగు రాత్రులు లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే నాణ్యమైన నిద్రను పొందుతున్నట్లు తెలిపారు. ఇది అవగాహనకు, వాస్తవానికి మధ్య పెరుగుతున్న భారీ అంతరాన్ని నొక్కి చెబుతోంది.

### వేరబుల్ టెక్నాలజీతో..

నిద్ర ప్రాముఖ్యతపై ప్రజల్లో అధిక అవగాహన ఉన్నప్పటికీ సమస్యలున్నవారు వైద్యపరంగా సాయం తీసుకోవడం లేదు. 78% మంది భారతీయులు నిద్ర సమస్యల పరిష్కారం కోసం వైద్యుడిని సంప్రదించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. సాధారణ చెకప్‌లలో 69% మందికి మాత్రమే దీనికి సంబంధించిన పరీక్షలు జరిగాయి. ఈ నేపథ్యంలో మన దేశంలోని ఆసుపత్రులు మరింత చురుకుగా నిద్ర సమస్యలను గుర్తించాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది. 75% మంది భారతీయులకు తమ నిద్ర విధానాలను మరింత నిశితంగా గమనించడానికి స్మార్ట్‌వాచెస్, ఫిట్‌నెస్ బ్యాండ్స్ వంటి వేరబుల్ టెక్నాలజీ దోహదపడుతోంది. ఈ పరికరాలు నెగెటివ్ ఫలితాలు చూపితే.. 66% మంది వినియోగదారులు తమ దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి వైద్య సలహాను పొందుతామని చెబుతున్నారు.

### మానసిక ఆరోగ్యంపై..

నాణ్యమైన నిద్ర తక్కువగా ఉండటం వల్ల కేవలం అలసట మాత్రమే కాకుండా అంతకుమించిన తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి. సరైన నిద్రలేని రాత్రి తర్వాత తాము మరింత చిరాకుగా, ఒత్తిడితో లేదా నిరాశతో ఉన్నట్లు అత్యధికులు తెలిపారు. ప్రత్యేకించి 30% మంది నిద్రలేమికి, కుంగుబాటు లక్షణాలకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు గుర్తించారు.

# వచ్చేస్తోంది 'డూమ్స్ డే' క్షిపణి

### పరీక్షించిన అమెరికా
### ఇరాన్‌పై యుద్ధం నేపథ్యంలో కీలక పరిణామం
### అణు సామర్థ్యంతో కూడిన విధ్వంసక క్షిపణి



ఇరాన్‌పై యుద్ధం నానాటికీ భీకర స్థాయికి చేరుతున్న నేపథ్యంలో అమెరికా కీలక చర్యకు దిగింది. 'డూమ్స్‌డే'మిసైల్‌గా పేరొందిన మినట్‌మ్యాన్--3 ఖండాంతర క్షిపణిని పరీక్షించింది! అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి అమెరికా వైమానిక దళ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి ఈ క్షిపణిని ప్రయోగించింది. అది ఏకంగా 4,200 మైళ్లకు పైగా దూరం ప్రయాణించి పశ్చిమ మధ్య పసిఫిక్‌లోని మార్షల్ దీవుల సమీపంలో రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిసైల్ టెస్ట్ సైట్ వద్ద లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించినట్టు అమెరికా ప్రకటించింది. జీటీ 255గా పేర్కొంటున్న ఈ క్షిపణి ప్రయోగానికి ఇరాన్‌పై యుద్ధంతో సంబంధం లేదని స్పష్టం చేసింది. క్షిపణి వ్యవస్థ తాలూకు విడి భాగాల పనితీరు తదితరాలను పూర్తిస్థాయిలో మదింపు వేసేందుకే పరీక్ష జరిపినట్టు 576వ ఫ్లైట్ టెస్ట్ స్క్వాడ్రన్ కమాండర్ లెఫ్టినెంట్ కల్నల్ క్యారీ రే తెలిపారు. దీర్ఘకాలిక అవసరాల రీత్యా అమెరికా అణుపాటవం నిత్యం యుద్ధ సన్నద్ధంగా ఉండేందుకు ఈ పరీక్ష తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.


### రేంజ్ 6,000 కి.మీ. పైనే

మినట్‌మ్యాన్--3 క్షిపణి సామర్థ్యం అంతా ఇంతా కాదు. అమెరికా వ్యూహాత్మక క్షిపణి వ్యవస్థకు ఇది గుండెకాయ వంటిదంటే అతిశయోక్తి కాదు! అణ్వస్త్ర సామర్థ్యంతో కూడిన దీని రేంజ్ ఏకంగా 6,000 కి.మీ. పై చిలుకే! గంటకు 24 వేల కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. రెండో ప్రపంచయుద్ధ కాలంలో హిరోషిమాపై పడ్డ అణుబాంబు కంటే ఏకంగా 20 రెట్లు శక్తిమంతమైన అణు వార్‌హెడ్లను ఈ క్షిపణి మోసుకెళ్లగలదు! ఖండాలకు ఆవల ఉన్న లక్ష్యాలను కూడా నిమిషాల వ్యవధిలో తుత్తునియలు చేయగలదు. అమెరికా ఇప్పటికే దీన్ని పలుమార్లు పరీక్షించి చూసింది. చివరిసారి గత నవంబర్‌లో దీన్ని పరీక్షించింది. ఈ క్షిపణుల తయారీని 1979లో మొదలు పెట్టారు.

### ఆ పేరెందుకు?

అమెరికా అణ్వాయుధ సంపత్తిలో అత్యంత వినాశనకరమైన అస్త్రం మినట్‌మ్యాన్--3యే. అణుయుద్ధం అంటూ వస్తే ఇది సృష్టించే విధ్వంసం అంచనాలకు కూడా అందదు. అక్షరాలా ప్రళయం సృష్టిస్తుందనే అర్థంలో దీనికి డూమ్స్ డే అనే ముద్దుపేరు వచ్చింది. మినట్‌మ్యాన్--3 రేంజ్ 6,000 కి.మీ. అని అమెరికా చెబుతున్నా వాస్తవానికి అంతకంటే చాలా ఎక్కువగా ఉంటుందన్నది రక్షణ నిపుణుల మాట. భూమిపై ఏ లక్ష్యాన్నయినా ఛేదించగల సామర్థ్యం దీని సొంతమని చెబుతారు. పైగా ఈ క్షిపణి ఘన ఇంధనంతో నడుస్తుంది. దాంతో నిత్యం అప్రమత్తంగా ఉంటుంది. సమస్య తలెత్తితే క్షణాల వ్యవధిలో సిద్ధమై శత్రువు పని పట్టగలదు. పైగా మల్టిపుల్ ఇండిపెండెంట్లీ రీ ఎంట్రీ వెహికిల్స్ (ఎంఐఆర్‌వీ)లను మోహరించే సామర్థ్యం కూడా మినట్‌మ్యాన్--3 సొంతం. కనుక ఒకే ప్రయోగంతో ఏకకాలంలో బహుళ లక్ష్యాలను అలవోకగా ఛేదించగలదు. అమెరికా వద్ద ప్రస్తుతం ఈ క్షిపణులు 400కు పైగా ఉన్నట్టు అంచనా. వీటిని అమెరికా పశ్చిమ ప్రాంతంలో అత్యంత గోప్యంగా భూగర్భ కేంద్రంలో మోహరించి ఉంచారు. అండర్‌గ్రౌండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వీటిని నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. ఒకవేళ దానితో సంబంధం తెగిపోయినా ప్రత్యేకంగా రూపొందించిన ఈ--6బీ లాంచ్ కంట్రోల్ విమానం నుంచి ఈ క్షిపణులను ఆపరేట్ చేసే సౌలభ్యం కూడా ఉంది.

# ధరల మోత.. వంటనూనెలు మొదలు ఔషధాల దాకా




### యుద్ధం ఇలాగే కొనసాగితే భారతీయులపై పెనుభారం
### సాధారణ ప్రజానీకంపై ధరలమోత మోగే ప్రమాదం

ఇరాన్‌పై అమెరికా దాడిచేస్తే బదులుగా ఇరాన్.. సౌదీ, బహ్రెయిన్, ఖతార్ సహా పలు గల్ఫ్ దేశాలపై బాంబులేస్తోంది. సుదూరంగా ఉన్న భారత్‌పై బాంబులు పడకపోయినా ధరల బాంబులు పడొచ్చన్న విశ్లేషణలు ఇప్పుడు సగటు భారతీయుని గుండెల్లో భయాందోళనలను పెంచేస్తున్నాయి. సముద్రమార్గంలో చమురు కూడలిగా పేరొందిన హార్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు ఆగిపోవడంతో ముడిచమురు మొదలు పలురకాల వస్తూత్పత్తుల ధరలకు రెక్కలొచ్చే ఆస్కారముంది.

### తొలుత చమురు మంటలు

యుద్ధం ఇలాగే కొనసాగితే మిగతా వినిమయ వస్తువులతో పోలిస్తే మొట్టమొదట ముడిచమురు, చమురు ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. ఇప్పటికే ద్రవరూప సహజవాయువు(ఎల్‌ఎన్‌జీ) సరఫరా ఇరాన్ నుంచి ఆగిపోయింది. సౌదీ అరేబియాలోని రస్ తనూరా రిఫైనరీ నుంచి భారత్‌కు సరఫరా భారీగా తగ్గింది. దీంతో ఫిబ్రవరి నుంచి చమురు ధరలు ఏకంగా 20 శాతం పెరిగాయి. హార్మూజ్ జలసంధికి బదులు ఆఫ్రికా ఖండంలోని 'కేప్ ఆఫ్ గుడ్‌హోప్'ను చుట్టేస్తూ చమురు ఉత్పత్తులను సరఫరా చేస్తే రవాణా ఖర్చులు కలుపుకుని భారత్‌లో ఆయిల్ ధరలు పెరగడం ఖాయం.

### వంటనూనె మరింత ధర..

భారత్ వంటనూనెల కోసం అధికంగా దిగుమతులపై ఆధారపడుతోంది. పామాయిల్ ఎక్కువగా ఇండోనేసియా, మలేసియా నుంచి వస్తోంది. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్ నుంచి పొద్దుతిరుగుడు నూనె దిగుమతి అవుతున్నాయి. వీటిలో కొంత సరుకు హార్మూజ్ జలసంధి గుండా వస్తోంది. రవాణా గొలుసు తెగిపోవడంతో ధరలు కట్టలు తెంచుకోవచ్చని 'సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీవీ మెహతా చెప్పారు. ఇప్పటికే వంటనూనెల ధరలు పెరగడం ఆరంభమైంది. కేంద్రప్రభుత్వంలోని వినియోగదారుల వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం మార్చి రెండో తేదీ ధరలతో పోలిస్తే మార్చి మూడో తేదీన సన్‌ఫ్లవర్, సోయా, పామాయిల్ నూనెల రిటైల్ ధరలు ఒకటి నుంచి మూడు రూపాయలు పెరిగాయి.

### పప్పులూ మరింత ప్రియం..

పప్పుల ధరలు పెరిగే వీలుందని 'ఆల్ ఇండియా దాల్ మిల్ అసోసియేషన్'అధ్యక్షుడు సురేశ్ అగర్వాల్ చెప్పారు. మయన్మార్, కెనడా, ఆఫ్రికాల నుంచి భారత్ ఏటా దాదాపు 60 లక్షల టన్నుల కందులు, మినుములు సహా పలు రకాల పప్పులను దిగుమతిచేసుకుంటోంది. "ఇరాన్, అఫ్గానిస్తాన్ నుంచి భారత్ అత్తిపండు, బాదం, పిస్తా, ఖర్జూరా, ఎండు ద్రాక్ష, కుంకుమ పువ్వు, అప్రికాట్‌లను దిగుమతి చేసుకుంటోంది. పాకిస్తాన్‌తో ఘర్షణ వాతావరణం కారణంగా ఇప్పుడు ఇరాన్, అఫ్గాన్‌ల నుంచి పాక్‌కు, అక్కడి నుంచి వాఘా సరిహద్దు గుండా భారత్‌కు సరుకు రావట్లేదు. సముద్రమార్గంలో వస్తోంది. ఇప్పుడు పశ్చిమాసియా యుద్ధం దెబ్బకు సముద్రమార్గం మూసేయడంతో డ్రై ఫ్రూట్స్ సరుకు రావడం దాదాపు ఆగిపోయినట్లే. ధరలు పెరిగే వీలుంది"అని 'ముంబై డ్రై ఫ్రూట్, డేట్ మర్చంట్స్ అసోసియేషన్'అధ్యక్షుడు విజయ్ భూటా చెప్పారు. ఎరువులు, సాగు ఉత్పత్తుల రాక సైతం తగ్గిపోయిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమానాల రాకపోకలు తగ్గడంతో కార్గో రవాణా పరిమాణం కుచించుకుపోయింది. ఇతర దేశాల మీదుగా విమానాలు తిరిగి రావడంతో అంతర్జాతీయ ప్రయాణికులకు టికెట్ అధిక చార్జీల మోత మోగుతోంది.

### ప్లాస్టిక్ సైతం..

ముడిచమురు నుంచే ప్లాస్టిక్ గ్రాన్యూల్స్‌ను తయారుచేస్తారు. ముడిచమురు సరఫరా తగ్గడంతో గత రెండు రోజుల్లోనే ప్లాస్టిక్ గ్రాన్యూల్స్ ధర 12 శాతం ఎగసింది. దీంతో ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తుల ధరలు సైతం పైపైకి పోవడం ఖాయంగా కని?పస్తోంది.

### ఔషధాలదీ అదే బాట...

ఔషధాల తయారీలో ఉపయోగించే ముడి సరుకులైన యాక్టివ్ ఫార్మా ఇంగ్రిడియంట్స్(ఏపీఐ) కోసం భారత్ ఎక్కువగా చైనాపై ఆధారపడుతోంది. కానీ అత్యంత ఖరీదైన కీ స్టారి?టంగ్ మెటీరియల్స్(కేఎస్ఎం) కోసం ఎక్కువగా ఐరోపా దేశాలపై ఆధారపడుతోంది. యూరప్ నుంచి కేఎస్ఎం సరుకు హార్మూజ్ ద్వారానే రావాల్సి ఉంది. ఇవి తగ్గిపోవడంతో భారత్‌లో సంక్లిష్ట జనరిక్ మందులతోపాటు సైడ్ ఎఫెక్ట్‌లను తగ్గించే 'విలువ జోడింపు ఔషధా(వీఏఎం)'ల తయారీ ఖర్చులు తడిసిమోపెడు కానున్నాయి. వీటికితోడు మారుతున్న అంతర్జాతీయ పరిణామాలతో రూపాయి మారకం విలువ పతనమవుతుండటంతో పెట్రోకెమికల్ ఉత్పత్తుల ధరలు మరింత ప్రియంకానున్నాయి. ఇవన్నీ కలసి సగటు భారతీయుని జేబుకు పెద్ద చిల్లు పెడతాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## మంచి నీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పబ్లిక్ హెల్త్,రోడ్లు మరియు భవనాల శాఖ,భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్) వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎక్కడైనా సరే పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. అమృత్ స్కీమ్ లో భాగంగా చేపడుతున్న ట్యాంక్ ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా మిగిలిన పైప్ లైన్ కనెక్షన్ తో పాటు ట్యాప్ కనెక్షన్లు కూడా త్వరగా ఇవ్వాలని కోరారు.షాద్ నగర్ పట్టణంలో పైప్ లైన్ తవ్వకాలు,కేబుల్ లైన్ తవ్వకాలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అనుమతులతో జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కవిత,రోడ్డు మరియు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్,అబ్దుల్ బారి,అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ డిఇ నరేష్,పబ్లిక్ హెల్త్ డిఇ సాజిద్ ,ఇలియాస్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాలమేళాకు విద్యార్థుల ఎంపిక



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చర్లలో ఘనంగా నిర్వహించిన చర్ల మండలం బాలమేళా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ ప్రారంభించారు. విద్యార్థులకు గుణవాత్మక విద్యను, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించుటకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి కాంప్లెక్స్ స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు 1 నుండి 5 తరగతి వరకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో తెలుగు ఆంగ్లము గణితం నుండి ఐదుగురు విద్యార్థులు చొప్పున, కథలు చెప్పడంలో తరగతికి ఒకరు చొప్పున 1 నుండి 9 తరగతులకు 9 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినదన్నారు. మండలంలోని అన్ని కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు బిసమ్మ గారు మంజుల, హరి ప్రసాద్ పాల్గొని, విజేతలకు మేమంటోలు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సీహెచ్ వేణుగోపాల్, పీ పద్మావతి, డీ దేవమణి, డీ దారయ్య, ఏం రవి బాబు, జీ వెంకటకృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, సీఆర్పిలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తాడ్వాయి బస్టాండ్లో దొంగతనాలు. సైబరు నేరాలపై వేసవికాలంలో దొంగ తనాలుపై కళాబృందం కార్యక్రమం



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి : కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.నరేష్ చూచన మేరకు సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నంబర్.1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇన్స్టాగ్రామ్,ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్త ఉండాలని ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు ఇంటి తాళం వెంట తీసుకెళ్ళాలని, ఆభరణాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని,పోలీస్ కళాబృందం ఇంచార్జి రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పీసీ.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో తాడ్వాయి బ్లూ కోట్స్ రాజం.సామ్రాట్ రాజ.2441.వంశీ రాజ.2979మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెగా మహిళా వైద్య శిబిరం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం మెగా మహిళా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. శిబిరంలో గైనకాలజీ,జనరల్ మెడిసిన్ , ఆర్థోపెడిక్ డెర్మటాలజీ , ఆప్తాల్మాలజీ ఇఎన్టి, డెంటల్ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ



కార్యక్రమాన్ని జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి పర్యవేక్షించారు కలెక్టరేట్ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా మమోగ్రామ్ అల్ట్రాసౌండ్, పాప్ స్మియర్ పరీక్షలను కూడా నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ విభాగాల లో జనరల్ మెడిసిన్ 216మంది ,ఈ న్ టి 112, గైనకాలజీ 123 , ఆప్తమాలజీ 124, డెంటల్ 113 , ఆర్థోపెడిక్ 103, డెర్మటాలజి 111 ,మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అవసరమైన వైద్యసేవలు పొందారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్ మండల విద్యాధికారి కి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్

(లోకల్ గైడ్ షాద్ నగర్)రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చకుండా,నిబంధనను అతిక్రమించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఫరూఖ్‌నగర్ మండల సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాధికారికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, పాఠశాల ప్రాంగణాల్లోనే బుక్స్, యూనిఫార్మ్ విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా వేధిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం వీటి అమ్మకాలను నిషేధించినా, ఫరూఖ్‌నగర్ మండలంలో తనిఖీలు లేకపోవడం వల్లే యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయని ఆరోపించారు.



### ఏఐఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:

పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫార్మ్ విక్రయాలను తక్షణమే నిలిపివేయాలి.అనుమతి లేకుండా అడ్డగోలుగా పెంచిన ఫీజులను నియంత్రించాలి.నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి.విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలి.ఫీజుల నియంత్రణపై అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టి.జి.ఎస్.ఆర్.టి.సి-లాజిస్టిక్స్ వారు ముత్యాల తలంబ్రాలను మీ ఇంటి వద్దే పంపిణీ

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి06(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా నగర ప్రజలకు టి జి ఎస్ ఆర్ టి సి వారు రవాణా, లాజిస్టిక్స్ సేవలను అందిస్తూమంచి మన్ననలను పొందుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి లాజిస్టిక్స్ వారు గత సంవత్సరం శ్రీ రాములవారి కోటి గోటి ముత్యాల తలంబ్రాలను అందించి మంచి ఆదరాభిమానాలు అందుకున్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా శ్రీ రాముల వారి సేవలను అందించాలని ఉత్సవ తలంబ్రాలను ప్రతి ఇంటికి డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించుకున్నారు మీరు బుక్ చేసుకున్న తలంబ్రాలను మీ ఇంటి వద్దకే వచ్చి మీకు అంద చేయబడును అన్నారు. ఇటువంటి అవకాశాన్ని అందరూ వినియోగపర్చుకోగలదని & ఆన్లైన్ బుకింగ్ సదుపాయాన్ని టీజీఎస్ ఆర్టీసీ వారు కల్పిచారని వరంగల్ రీజియన్ ఆర్. ఎం. కే. విజయ భాను , డిప్యూటీ ఆర్. ఎం.కే. భాను కిరణ్ తదితరులు సీతారాముల వారి తలంబ్రాల పోస్టర్ ని ఆవిష్కరిస్తూ తెలిపారు.బుకింగ్ చేసికొను విధానం: ఎక్జిక్యూటివ్ ల ద్వారా మరియు మొబైల్ ఫోన్ లో గాని కంప్యూటర్ లో గాని గూగుల్ బ్రౌసర్ లో అడ్రస్ బార్ లో ఢఢఢ.స్త్రుఠీఎశ్రీశీ-స్త్రఱఅఎ.ఎశీ.ఱఅ అని టైప్ చేసి సెర్చ్ కొట్టగానే లాజిస్టిక్స్ వారి హోం పేజీ లోని తలంబ్రాల బుకింగ్ ఆప్షన్ పై క్లిక్ చేసి మీ యొక్క డీటెయిల్స్ ఎంటర్ చేసి బుక్ చేసుకున్న భక్తులకు కేవలం



రూ.151/- కే మీ ఇంటి వద్దకే తలంబ్రాలను అందచేయడం జరుగుతుందని తెలియజేశారు.

**గమనిక: శ్రీ రాములవారి**

కోటి గోటి ముత్యాల తలంబ్రాలనుబుక్ చేయుటకు సంప్రదించవలసిననంబర్లుడిపో లోకేషన్‌లొకేషన్‌ఫోన్ నెంబర్‌వరంగల్-1ఎస్. రామయ్యపరకాల, హన్మకొండ, ములుగు ఏరియా9154298759హనుమకొండబి. సతీష్ కుమార్‌వరంగల్, నర్సంపేట, భూపాలపల్లి9154295761తొర్రూర్‌పి. చైతన్య కుమార్‌తౌధూర్, మహబూబాబాద్, జనగాం 915-429876691542 98758వరంగల్ రీజియన్‌ఎం. నవతరీజినల్ కంప్యూటర్ ఆపరేటర్,ఇట్లు రీజినల్ మేనేజర్/వరంగల్ రీజియన్ వారు తెలిపారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్.

**. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం- రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రజలు అన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చు శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పి మహేందర్ రెడ్డి.**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు.అదే విధంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు సమన్వయంతో చేపట్టాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రఘునాథపాలెం రైతువేదిక నందు మండల ప్రజాప్రతినిధులు, అధికారులకు 99 రోజుల కార్యక్రమం పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి-06:లోకల్ గైడ్ :గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు మార్చి 6 నుంచి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.శుక్రవారం రఘునాథపాలెం రైతువేదిక నందు మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల మండల అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమ అమలుపై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అవగాహన కల్పించారు.అంతకుముందు రఘునాథపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, పరిసరాలలో చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, ఫైల్స్ క్లియరింగ్, ఆన్ లైన్ దరఖాస్తులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం బస్తీ దవాఖానను సందర్శించి ఓపీ, మందుల నిల్వలు, గర్భిణి మహిళలకు అందించే సేవల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ లు, వార్డుమెంబర్ లు ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సంబంధించి చేయాల్సిన పనులు పరిష్కరించాలని అన్నారు. గ్రామపరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం ఫిర్యాదుదారులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రజల గడపకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు.గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

